# జర్నలిస్ట్ డైరీ

తెలుగు దినపత్రిక



సంపుటి :13 సంచిక :7 శుక్రవారం 11-9-2026 పేజీలు:8 వెల:3 https://www.epaperjournalistdiary.com/


## భారత్ వద్ద 190 అణ్వాయుధాలు..!

- అమెరికా శాస్త్రవేత్తల నివేదికలో వెల్లడి
- కొత్త క్షిపణుల కోసం అదనంగా 30 వార్‌హెడ్స్
- 160 వార్‌హెడ్స్ తక్షణ ప్రయోగానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడి
- ప్రభుత్వ సమాచారం, ఉపగ్రహ చిత్రాలతో అంచనా
- నిరంతరం అణ్వస్త్ర సామర్థ్యాన్ని ఆధునీకరిస్తున్న భారత్
- కొత్త ఆయుధ వ్యవస్థలను అందుబాటులోకి తెచ్చినట్లు నివేదిక
- గగనతల, భూ, సముద్ర ఆధారిత వ్యవస్థలకు అణ్వాయుధాలు
- 'ఇండియాస్ న్యూక్లియర్ వెపన్స్ 2026' పేరుతో నివేదిక
- హన్స్ క్రిస్టెన్‌సన్ ఆధ్వర్యంలో అణ్వాయుధాలపై అంచనా
- భారత్ అణ్వస్త్ర సామర్థ్యంపై అంతర్జాతీయంగా ఆసక్తి




## దాడులు ఆపకుంటే రంగంలోకి దిగుతాం

- సౌదీపై హౌతీల దాడులు.. పాక్ వార్నింగ్!
- మిత్ర దేశంపై దాడిని తీవ్రంగా ఖండించిన పాక్
- సౌదీకి అండగా నిలుస్తామన్న పాకిస్థాన్
- హౌతీలను నిలువరించాల్సిన బాధ్యత ఇరాన్‌దే
- దౌత్యంతో దాడులను ఆపించాలని సూచన
- పాక్--టర్కీ--సౌదీ కూటమి ఒప్పందం ప్రకారం చర్యలు
- ఒక దేశంపై దాడిని అందరిపై దాడిగా పరిగణిస్తాం
- హౌతీల దాడుల్లో 73 మందికి గాయాలు




## ప్రజల అంచనాలకు తగ్గట్టు కలెక్టర్లు మారాలి

### టెక్నాలజీ, ఏఐ వాడకం తప్పనిసరి-సీఎం చంద్రబాబు

- 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- కొత్త తరం నాయకత్వ పద్ధతులు అలవర్చుకోవాలని కలెక్టర్లకు సూచన
- పరిపాలనలో ఏఐ, టెక్నాలజీ వినియోగంతో కచ్చితమైన ఫలితాలు సాధించాలని నిర్దేశం
- అధికారులు, నేతలకు విశ్వసనీయతే అత్యంత ప్రధానం అన్న సీఎం
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆలోచనా విధానం మార్చుకోవాలని పిలుపు

అమరావతి,ఏపి బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
ప్రజల ఆశలు, అంచనాలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్లు తమ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని, కొత్త తరం నాయకత్వ పద్ధతులను (న్యూ ఏజ్ లీడర్షిప్) అలవర్చుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. పరిపాలనలో టెక్నాలజీని అందిపుచ్చుకుని, వేగవంతమైన ఫలితాలు సాధించడంపై దృష్టి పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. గురువారం అమరావతిలో జరిగిన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో "లీడర్షిప్ - న్యూ ఏజ్ గవర్నెన్స్" అనే అంశంపై ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

-మిగతా 2 లో







## మహిళలకు చైనా బంపర్ ఆఫర్!

- గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం వరకు ఉచిత వైద్యం
- వైద్య పరీక్షలు, స్కానింగ్‌లకు ఖర్చులేవు
- మందులు, వైద్యుల సంప్రదింపులూ ఉచితమే
- సుఖ ప్రసవం, సిజేరియన్ ఖర్చులూ ప్రభుత్వమే భరిస్తుంది
- ఆరోగ్య బీమా పరిధిలోనే పూర్తి వైద్య సేవలు
- జననాల రేటు పెంచేందుకు షాంఘై కీలక నిర్ణయం
- జీవన వ్యయం, వైద్య ఖర్చులే ప్రధాన కారణం
- యువతను పిల్లల పెంపకం వైపు ప్రోత్సహించడమే లక్ష్యం




## జెలెన్‌స్కీపై డ్రోన్ దాడి..

- తృటిలో తప్పించుకున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు!
- విమానంపై డ్రోన్ దాడి జరిగిందన్న నార్వే ప్రధాని
- మోల్డోవా నుంచి బయలుదేరిన సమయంలో ఘటన
- దాడి నుంచి జెలెన్‌స్కీ సురక్షితంగా బయటపడ్డారు
- రష్యా డ్రోన్‌గా గుర్తించిన మోల్డోవా
- కొద్దిసేపు గగనతలాన్ని మూసివేసిన అధికారులు
- డ్రోన్‌ను కూల్చిన తర్వాత విమానానికి అనుమతి
- జెలెన్‌స్కీ ఇలాంటి పరిస్థితుల్లోనే జీవిస్తున్నారన్న నార్వే ప్రధాని



## కేంద్రం నిధులు రెండేండ్లుగా బంద్

- రూ.619 కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిపేశారు
- రెండేండ్లుగా నిధులు రాక పంచాయతీలు ఇబ్బందులు పడ్డాయి
- పంచాయతీ ఎన్నికల తర్వాతే నిధులు విడుదలవుతున్నాయి
- ప్రస్తుతం గ్రామ పంచాయతీలకు నెలకు రూ.54 కోట్లు ఇస్తున్నాం
- పంచాయతీలకు సొంత ఆదాయం సమకూర్చుకునే అధికారం కల్పించాం
- నిధుల వినియోగంలో సర్పంచులకు వెసులుబాటు కల్పించాం
- జాతీయ, సహకార బ్యాంకులు, పోస్టాఫీసుల్లో నిధులు జమ చేసుకోవచ్చు
- ప్రైవేటు బ్యాంకుల్లో నిధులు జమ చేసేందుకు అవకాశం లేదు
- గ్రామసభ తీర్మానంతో నిధులను స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చు
- పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుకు ఉభయ సభల ఆమోదం

హైదరాబాద్

పదిహేనో ఆర్థిక సంఘం నిధులు కేంద్ర ప్రభుత్వం గతంలో రెండేండ్లపాటు పెండింగ్‌లో పెట్టిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. రూ.619 కోట్ల మేర నిలిపివేసిందని గుర్తుచేశారు. పంచాయతీ ఎన్నికల తర్వాత ఇటీవల నిధులు విడుదల అవుతున్నాయని చెప్పారు. ఆ కాలంలో పంచాయతీలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొన్నాయన్నారు. ప్రస్తుతం గ్రామ

-మిగతా 2 లో

## సీఎం మారినా పాలన మారలే!




## బ్రిక్స్ సదస్సుకు సర్వం సిద్ధం

- రేపట్నుంచి రెండ్రోజుల పాటు శిఖరాగ్ర సదస్సు
- చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ సహా గ్లోబల్ సౌత్ నేతల హాజరు
- ఏడేళ్ల తరువాత జిన్‌పింగ్ ఇండియాకు రావడం ఇదే తొలిసారి
- ప్రధాని మోడీతో జిన్‌పింగ్ ముఖాముఖి చర్చించే అవకాశం

02




## విద్యార్థుల మధ్య వివాదంలో ఒక్కరి గాయాలు..కేసు నమోదు..

-ప్రిన్సిపాల్ ముందే విద్యార్థిపై 30 మంది దాడి..
--అవినాష్ డిగ్రీ కాలేజీలో ఉద్రిక్తత..
-వివాదాలకు కేరాఫ్ అవినాష్ కాలేజీ..
-పట్టించుకోని కాలజీ యామాన్యం...
-పోలీసులు.. కాలేజీ వద్ద నిత్యం గొడవలే..

జర్నలిస్ట్ డైరీ ఎల్బీనగర్

విద్యార్థుల మధ్య ఏర్పడిన వివాదంలో ఒకరికి గాయమైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు రేసుకుంది. సంఘటన వివరాల ప్రకారం.. ఉప్పల్ రామాంతపూర్ శ్రీనివాస్ పాల్స్ కాలనీలో ఉండే రాతకొండ సాయి వర్ధన్ (21) ఎల్బీనగర్ అవినాష్ డిగ్రీ కాలేజీలో కదువుతున్నాడు. ఈ నెల 8 వ తేదీన సాయంత్రం కాలేజీ సమీపుతో దక్కన్ రాయ్ సమీపంలో అతడు స్నేహితుడు ఆర్. శికాంత్తోతో కలిసి ఫ్రెషర్స్ డే వేడుకల కోసం డాన్స్ ప్రాక్టిస్ వస్తున్నాడు. ఆదే కాలేజీలో చదువుతున్న అభిలాష్. ఆజయ్. చిన్న అనే విద్యార్థులు వారితో ఆసభ్యకరంగా ప్రవర్తించి గొడవకు దిగారు. తొలుత ఆక్కడున్న కొందరు వారిని వారించడంతో ఆ ముగ్గురూ అక్కడ నుండి వెళ్లిపోయారు. కొంత సమయం తర్వాత వాళ్ళు మళ్లీ ఆక్కడికి చేరుకుని సాయినర్ధన్ పై కత్తితో దాడీ చేయడంతో అతడికి రక్త గాయముంది. సాంపవర్ధన్ దగ్గర ఉన్న 1గ్రాగ్రాము బంగారం బాక్కుని పారిపోయారు. దీంతో బాధితుడి ఫిర్యాదుతో ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చెస్తున్నాడు. ఇదిలా ఉండగా బుధవారం ఆది కాలేజీలో మరి కొందరు విద్యార్థుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణపై తమకు ఎలాంటి ఏర్యాదు అందలేదని ఎల్ బి న గర్ పోలీసులు తెలిపారు.







**ప్రిన్సిపాల్ ముందే విద్యార్థిపై ..**

ఎల్బీనగర్లోని ఆదివాన్ డిగ్రీ కాలేజీలో విద్యార్థుల మధ్య జరిగి గొడవ తీవ్ర ఉద్రికతకు దారితీసింది. కాలికి చెందిన విద్దరు విద్యార్థుల మధ్య జరిగిన గొడవలో మని కరణ్ కు చెందిన సుమారు 30 మందికి మంది కాలేజీకి వచ్చి గురువారం చిన్సిపాల్ సమక్షంలోనే ఓ విద్యార్థిపై దాడి చేసి చితకబాదినట్లు తెలిగింది. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లితండ్రులు కాలేజీ చేరుకుని ప్రిన్సిపాల్ సమక్షలోనే దాడి జరగడంపై తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. కాలేజీ ఫ్రాన్సిపాల్ ఆక్నప్పటికి విద్యార్థులపై దాడి ఎలా జరిగిందని బయటి వ్యక్తులు కాలేజీలోకి ఎలా వచ్చారని తల్లిద్రండులు ప్రశ్నిస్తున్నారు. కాలేజీలో భద్రతా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రిన్సిపాలు నిలదీసినట్లు సమాచారం. అమీనాష్ డిగ్రీ కాలేజీలో తరుచుగా గొడవలు... వివాదాలకు శిరాఫ్ అవినాష్ కాలేజీ)

ఎతీ నగర్ లోని ఆనికాష్ డిగ్రీలో కాలేజీలో తరుచుగా గొడవలు చోటు చేసుకుంటున్నాయి. మేరే జెర్జెంట్ పట్టించుకోక పోవడంతో విద్యార్థులు రోడ్డు మీదకు వచ్చి వీధి రౌడిల్లా ప్రవర్తినున్నారు. ఇప్పటికే కాలేజీ వద్ద ఆనేక సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్లో పలు కేసులు నమోదు అయ్యాయి. ఈ సంఘటనపై కాలేజీ రేజ్మెంట్ ఎందుకు పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. పోలీసులు విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.




## "ఎల్ నినో" పై చంద్రబాబు సమగ్ర వ్యూహం..

- 'కలెక్టర్ల'కు 'చంద్రబాబు' కీలక ఆదేశాలు
- అమరావతిలో 8వ జిల్లా కలెక్టర్ల సదస్సు
- ఎల్ నినో ప్రభావంపై సమీక్ష
- 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను మూడేళ్లలో పూర్తి చేయాలని సీఎం ఆదేశం
- తాగునీరు, పశుగ్రాసానికి కొరత రాకుండా చూడాలని సూచన
- రైతులు, వినియోగదారులపై భారం పడకుండా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం





### నర్సీపట్నంలో ఘనంగా 'జయహో బీసీ' కృతజ్ఞతా సభ

- స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు
- నర్సీపట్నంలో 'జయహో బీసీ' కృతజ్ఞతా సభ
- ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు, లోకేశ్ వరకు బీసీలకు టీడీపీ అండగా నిలిచిందని నేతల ప్రసంగం
- గత వైసీపీ ప్రభుత్వం రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి బీసీలకు అన్యాయం చేసిందని విమర్శలు
- రాబోయే స్థానిక ఎన్నికల్లో సమర్థులైన బీసీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపు

04

# భారత్ వద్ద 190 అణ్వాయుధాలు..!


- అమెరికా శాస్త్రవేత్తల నివేదికలో వెల్లడి
- కొత్త క్షిపణుల కోసం అదనంగా 30 వార్‌హెడ్స్
- 160 వార్‌హెడ్స్ తక్షణ ప్రయోగానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడి
- ప్రభుత్వ సమాచారం, ఉపగ్రహ చిత్రాలతో అంచనా
- నిరంతరం అణ్వస్త్ర సామర్థ్యాన్ని ఆధునీకరిస్తున్న భారత్
- కొత్త ఆయుధ వ్యవస్థలను అందుబాటులోకి తెచ్చినట్లు నివేదిక
- గగనతల, భూ, సముద్ర ఆధారిత వ్యవస్థలకు అణ్వాయుధాలు
- 'ఇండియాస్ న్యూక్లియర్ వెపన్స్ 2026' పేరుతో నివేదిక
- హన్స్ క్రిస్టెన్‌సన్ ఆధ్వర్యంలో అణ్వాయుధాలపై అంచనా
- భారత్ అణ్వస్త్ర సామర్థ్యంపై అంతర్జాతీయంగా ఆసక్తి



వాషింగ్టన్:
భారత్ వద్ద సుమారు 190 అణ్వాయుధాలు ఉన్నట్లు అమెరికాకు చెందిన ఫెడరేషన్ ఆఫ్ అమెరికన్ సైంటిస్ట్స్ తన రిపోర్టులో పేర్కొన్నది. దీంట్లో అదనంగా కొత్త క్షిపణుల కోసం 30 వార్‌హెడ్స్ ఉన్నట్లు తెలిపింది. ప్రభుత్వ డేటా, కమర్షియల్ శాటిలైట్ ఇమేజ్‌లు, ఓపెన్ సోర్స్‌ల ద్వారా ఆ అంచనా వేసినట్లు ఎఫ్ఏఎస్ వెల్లడించింది. భారత్ వద్ద ఉన్న అణ్వస్త్ర సామర్థ్యం, వ్యూహం ప్రకారం .. ఆ దేశం ఇప్పటికే 190 న్యూక్లియర్ వార్‌హెడ్స్ ఉత్పత్తి చేసినట్లు అంచనా వేస్తున్నామని ఎఫ్ఏఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హన్స్ క్రిస్టెన్‌సన్ తెలిపారు. ఇండియాస్ న్యూక్లియర్ వెపన్స్ 2026 టైటిల్‌తో అణ్వస్త్రాలపై ఓ రిపోర్టును బుధవారం రిలీజ్ చేశారు.ఆపరేషనల్ లాంచింగ్ కోసం భారత్ అమ్ములపొదిలో 160 న్యూక్లియర్ వార్‌హెడ్స్ ఇప్పటికిప్పుడు సిద్ధంగా ఉన్నాయని, కొత్తగా తయారీ అవుతున్న క్షిపణుల కోసం అదనంగా మరికొన్ని వార్‌హెడ్స్ ఉన్నట్లు రిపోర్టులో తెలిపారు. ఇండియా తన అణ్వస్త్ర సామర్థ్యాన్ని నిరాంతరాయంగా ఆధునీకరిస్తున్నట్లు ఆ ఆర్టికల్‌లో పేర్కొన్నారు. గడిచిన కొన్నేళ్లలో కొత్తగా వెపన్ సిస్టమ్స్ వచ్చినట్లు తెలిపారు. ఎయిర్‌క్రాఫ్ట్, ల్యాండ్ డెలివరీ, సీ బేస్డ్ సిస్టమ్స్‌కు తగిన రీతిలో అణ్వాయుధాలు ఉన్నట్లు రిపోర్టులో తెలిపారు.

# దాడులు ఆపకుంటే రంగంలోకి దిగుతాం


- సౌదీపై హౌతీల దాడులు.. పాక్ వార్నింగ్!
- మిత్ర దేశంపై దాడిని తీవ్రంగా ఖండించిన పాక్
- సౌదీకి అండగా నిలుస్తామన్న పాకిస్థాన్
- హౌతీలను నిలువరించాల్సిన బాధ్యత ఇరాన్‌దే
- దౌత్యంతో దాడులను ఆపించాలని సూచన
- పాక్--టర్కీ--సౌదీ కూటమి ఒప్పందం ప్రకారం చర్యలు
- ఒక దేశంపై దాడిని అందరిపై దాడిగా పరిగణిస్తాం
- హౌతీల దాడుల్లో 73 మందికి గాయాలు



సౌదీ అరేబియాపై హౌతీ ఉగ్రవాద సంస్థ దాడులకు దిగింది. దీంతో తమ మిత్ర దేశం, తాజా మక్కా కూటమిలో సభ్య దేశమైన సౌదీపై జరుగుతున్న ఈ దాడిని పాకిస్తాన్ ఖండించింది. ఈ దాడులు ఇలాగే కొనసాగితే తాము కూడా దాడి చేస్తామని పాకిస్తాన్ హెచ్చరించింది. ప్రస్తుతం ఇరాన్, అమెరికా యుద్ధం తీవ్రతరమవుతున్న సంగతి తెలిసిందే. ఇరాన్, అమెరికా పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. ఇదే సమయంలో ఇరాన్‌కు మద్దతుగా యెమెన్‌కు చెందిన ఉగ్రసంస్థ హౌతీ.. సౌదీ అరేబియాపై దాడి చేస్తోంది.ఇతర గల్ఫ్ దేశాలపై కూడా దాడికి దిగుతోంది. దీంతో ఈ దాడులపై పాకిస్తాన్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఎందుకంటే.. ఇటీవలే పాకిస్తాన్, టర్కీ, సౌదీ అరేబియా కలిసి మక్కాలో ఒక కూటమిగా ఏర్పడ్డాయి. ఈ మూడు దేశాలు కలిసి సైనిక, రక్షణ పరమైన ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం ఈ మూడు దేశాల్లోని ఏ దేశంపై దాడి జరిగినా అది తమ అందరిపై జరిగిన దాడిగానే పరిగణిస్తామని ఇటీవల ఒప్పందం సందర్భంగా ప్రకటించాయి. కూటమిలోని ఒక దేశానికి మద్దతుగా, మిగతా దేశాలు కూడా దాడి చేస్తామని ప్రకటించాయి. ఈ ఒప్పందం ప్రకారం.. ప్రస్తుతం సౌదీపై ఇరాన్ మద్దతుదారులైన హౌతీలు దాడి చేస్తుండటంతో పాకిస్తాన్ ఖండిస్తోంది. సౌదీ అరేబియాపై హౌతీలు జరుపుతున్న దాడుల్ని ఆపాలని హెచ్చరించింది. లేకుంటే, సౌదీకి మద్దతుగా పాకిస్తాన్ రంగంలోకి దిగుతుందని తెలిపింది. ఇదే సమయంలో ఇరాన్‌కు కీలక సూచన చేసింది. హౌతీలు సౌదీ అరేబియాపై దాడికి దిగకుండా చూడాల్సిన బాధ్యత ఇరాన్‌దేనని తేల్చిచెప్పింది. ఇందుకోసం ఇరాన్ తమ అధికారాన్ని, దౌత్యాన్ని ఉపయోగించాలని సూచించింది. లేకుంటే తమ కూటమి (పాక్, టర్కీ, సౌదీ) కలిసి దాడులు చేస్తామని పాక్ వెల్లడించింది. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదని పాక్ తేల్చిచెప్పింది. ఇక, సౌదీపై హౌతీలు జరిపిన దాడుల్లో 73 మందికి గాయాలయ్యాయి. మరోవైపు సౌదీ కూడా హౌతీలు ఉన్న యెమెన్‌పై దాడికి దిగుతోంది.

# మహిళలకు చైనా బంపర్ ఆఫర్!

-గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం వరకు ఉచిత వైద్యం
-వైద్య పరీక్షలు, స్కానింగ్‌లకు ఖర్చుల్లేవు
-మందులు, వైద్యుల సంప్రదింపులూ ఉచితమే
-సుఖ ప్రసవం, సిజేరియన్ ఖర్చులూ ప్రభుత్వమే భరిస్తుంది
-ఆరోగ్య బీమా పరిధిలోనే పూర్తి వైద్య సేవలు
-జననాల రేటు పెంచేందుకు షాంఘై కీలక నిర్ణయం
-జీవన వ్యయం, వైద్య ఖర్చులే ప్రధాన కారణం
-యువతను పిల్లల పెంపకం వైపు ప్రోత్సహించడమే లక్ష్యం



డైనమిక్ బ్యూరో :
కొన్నేండ్లుగా చైనా జనాభా క్షీణత సమస్యను ఎదుర్కొంటున్నది. పెరిగిన ఖర్చుల నేపథ్యంలో పిల్లలను కనేందుకు ఎవరూ ఇష్టపడటం లేదు. దీంతో ఆ దేశంలో యువకుల సంఖ్య దారుణంగా పడిపోయింది. ఈ క్రమంలో జననాల రేటును పెంచే దిశగా చైనా కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా దేశంలోనే అత్యంత కీలక వాణిజ్య నగరమైన షాంఘై మున్సిపల్ యంత్రాంగం మహిళలకు భారీ ఊరటనిచ్చే సంచలన నిర్ణయాన్ని ప్రకటించింది. మహిళలు గర్భం దాల్చిన సమయం నుంచి ఆస్పత్రిలో ప్రసవం జరిగి బిడ్డ జన్మించేంత వరకూ అయ్యే మొత్తం వైద్య ఖర్చులను ఉచితంగా అందించాలని నిర్ణయించింది.

**ప్రభుత్వ ఆరోగ్య బీమా పరిధిలోనే..**

గర్భధారణ సమయంలో నిర్వహించే సాధారణ వైద్య పరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్‌లు, నిపుణులైన వైద్యుల సంప్రదింపులు, మందులు, సుఖ ప్రసవం, సిజేరియన్ డెలివరీల వరకు ఆస్పత్రిలో అయ్యే సమస్త ఖర్చులను స్థానిక ప్రభుత్వ ఆరోగ్య బీమా పరిధిలోనే భరించనున్నట్లు చైనా ప్రకటించింది. ఆ దేశంలో యువత వివాహాలు, పిల్లల పెంపకానికి ముందుకు రాకపోవడానికి ఆకాశాన్నంటుతున్న జీవన వ్యయం, అధిక ఆరోగ్య ఖర్చులే ప్రధాన కారణమని నిపుణులు గుర్తించారుమోల్డోవా ప్రభుత్వం కూడా ఈ ఘటన జరిగినట్లు తెలిపింది. ఆయన విమానంపై జరిగిన దాడిలో ఉపయోగించింది రష్యా డ్రోన్ అని వివరించింది. ఈ డ్రోన్ దాడి తర్వాత అక్కడి ఎయిర్‌స్పేస్‌ను మోల్డోవా కొంతసేపు మూసేసింది. ఈ ఘటనతో జెలెన్‌స్కీ కూడా అక్కడే ఉండిపోయారు. అయితే, ఈ డ్రోన్‌ను అక్కడి సైన్యం కూల్చేసిన తర్వాత ఆయన విమానం వెళ్లేందుకు అధికారులు అనుమతించారు.

# సీఎం మారినా పాలన మారలే!

**డీకే వంద రోజుల పాలనపై కన్నడ ప్రజల విమర్శలు**



**బెంగళూరు,**
కర్ణాటక ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ పాలనకు 100 రోజులు పూర్తయ్యింది. ముఖ్యమంత్రి మారినా పరిస్థితుల్లో ఎలాంటి మార్పు లేదని ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఈ ఏడాది జూన్ 3న శివకుమార్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. సీఎంగా సమర్థవంతమైన పాలనతో పాటు అసంతృప్తితో ఉన్న వారిని బుజ్జగించాల్సిన తక్షణ బాధ్యత ఆయనపై పడింది. అయితే వందరోజుల పాలనలో పలు వైఫల్యాలు చోటుచేసుకున్నాయి. పార్కుల సవరణ బిల్లుపై ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది.

# ప్రజల అంచనాలకు తగ్గట్టు కలెక్టర్లు మారాలి..

(మొదటి తరువాయి)



**ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ...**
"గతంలో అనేక అంశాలపై దృష్టి సారించినా, ఇప్పుడు ప్రధానంగా నాయకత్వంపైనే ఆలోచించాలని నిర్ణయించాం. సరైన నాయకత్వంతోనే వేగంగా ఫలితాలు సాధించి, స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యాలను చేరుకోగలం. నాయకత్వం అనేది స్వీయ ప్రేరణ. ఈ విషయంలో మహిళలు, పురుషులు అనే వ్యత్యాసం చూడటం పాత కాలపు పద్ధతి" అని అన్నారు. ప్రస్తుతం నాయకత్వ మార్పు దశలో ఉన్నామని, అందరూ కొత్త నాయకత్వ పంథాను అనుసరించాలని సూచించారు. అధికారులు, రాజకీయ నేతలకు విశ్వసనీయతే అత్యంత కీలకమన్న చంద్రబాబు మారుతున్న కాలానికి అనుగుణంగా ఉద్యోగ వ్యవస్థలు కూడా రూపాంతరం చెందుతున్నాయని, ఈ క్రమంలో అధికారులు, రాజకీయ నేతలకు విశ్వసనీయతే అత్యంత కీలకమని చంద్రబాబు నొక్కిచెప్పారు. నైపుణ్యాలకు నిరంతరం పదును పెట్టుకోవడం ద్వారానే వృత్తిలో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని వివరించారు.

**నేర్చుకోవడం అనేది నిరంతర ప్రక్రియగా మారాలి.**

టెక్నాలజీ ప్రాధాన్యాన్ని వివరిస్తూ, "నేర్చుకోవడం అనేది నిరంతర ప్రక్రియగా మారాలి. ఆన్‌లైన్‌లో ఫైళ్ల నిర్వహణ, అవేర్, డేటా లేక్ వంటి సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా డేటాను విశ్లేషించుకుని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా కచ్చితమైన ఫలితాలు సాధించడంపై దృష్టి పెట్టాలి" అని ఆదేశించారు. ప్రపంచ వ్యాప్తంగా భారతీయ పారిశ్రామికవేత్తలు అత్యుత్తమంగా రాణిస్తున్నారని, ఏ వ్యవస్థలోనైనా ఇమిడిపోయే తత్వం భారతీయుల సొంతమని, ఆ స్ఫూర్తితో అధికారులు పనిచేయాలని ఆకాంక్షించారు

# జెలెన్‌స్కీపై డ్రోన్ దాడి..

- తృటిలో తప్పించుకున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు!
- విమానంపై డ్రోన్ దాడి జరిగిందన్న నార్వే ప్రధాని
- మోల్డోవా నుంచి బయలుదేరిన సమయంలో ఘటన
- దాడి నుంచి జెలెన్‌స్కీ సురక్షితంగా బయటపడ్డారు
- రష్యా డ్రోన్‌గా గుర్తించిన మోల్డోవా
- కొద్దిసేపు గగనతలాన్ని మూసివేసిన అధికారులు
- డ్రోన్‌ను కూల్చిన తర్వాత విమానానికి అనుమతి
- జెలెన్‌స్కీ ఇలాంటి పరిస్థితుల్లోనే జీవిస్తున్నారన్న నార్వే ప్రధాని



న్యూఢిల్లీ:
ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీపై డ్రోన్ దాడి జరిగింది. ఈ విషయాన్ని నార్వే ప్రధాని జోనార్ గర్ స్టోర్ వెల్లడించారు. జెలెన్‌స్కీ ప్రయాణిస్తున్న విమానంపై డ్రోన్ దాడి జరిగిందని, ఈ దాడి నుంచి ఆయన తృటిలో తప్పించుకున్నారని జోనార్ వివరించారు. ఈ ఘటనకు సంబంధించి ఆయన వెల్లడించిన వివరాలు ఇవి.నార్వే కింగ్ హరాల్డ్ వి ఇటీవల మరణించారు. ఆయన అంత్యక్రియల కోసం జెలెన్‌స్కీ.. యూరప్ దేశమైన మోల్డోవా నుంచి నార్వే రాజధాని ఓస్లోకు విమానంలో వచ్చారు. అయితే, మంగళవారం సాయంత్రం మోల్డోవా నుంచి ఆయన విమానం బయల్దేరుతుండగా.. ఆ విమానంపై ఒక డ్రోన్ దాడి చేసిందని నార్వే ప్రధాని జోనాస్ తెలిపారు. అయితే, ఈ దాడి నుంచి జెలెన్‌స్కీ తప్పించుకున్నట్లు చెప్పారు. అతడు ప్రస్తుతం ఇలాంటి పరిస్థితుల్లోనే బతుకుతున్నాడని జోనాస్ తెలిపారు. అయితే, జెలెన్‌స్కీ ప్రయాణించిన విమానం, ఆ డ్రోన్ ఎంత దగ్గరగా వచ్చింది వంటి వివరాల్ని ఆయన వెల్లడించలేదు.

# నేడు బ్యాంకు ఉద్యోగుల సమ్మె

(మొదటి తరువాయి)

ఏటీఎంలు, డిపాజిట్ వెండింగ్ మెషిన్లను వినియోగించుకోవాలని ఖాతాదారులకు సూచించింది. బ్యాంకుల పనితీరు ఆధారంగా ఉద్యోగులకు చెల్లించే ప్రోత్సాహకాలను సమీక్షించాలని, ప్రైవేటీకరణ ప్రయత్నాలను నిలిపివేయాలన్న డిమాండ్లతో యూఎఫ్‌బీయూ ఈ సమ్మెకు పిలుపునిచ్చింది. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో మరోసారి సమ్మె చేస్తామని తెలిపింది. అప్పటికీ కేంద్ర ప్రభుత్వం దిగి రాకుంటే అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని బ్యాంకు యూనియన్లు హెచ్చరిస్తున్నాయి.

# మాజీ ప్రేయసిలా ఆప్ వ్యవహరిస్తోంది!

-సర్ వివాదంపై రాఘవ్ చద్దా ఘాటు వ్యాఖ్యలు
-పార్టీని వీడినా నా వెంటపడుతోంది
-పగలు, రాత్రి నా పేరే కలవరిస్తోంది
-నా గురించి ఆప్ కలలు కంటోంది
-ఢిల్లీ ఓటర్ల జాబితాలో నా పేరు ఎలా వచ్చిందన్న ప్రశ్నలు
-ఫామ్-6ను బహిర్గతం చేయాలని ఈసీకి డిమాండ్
-అభ్యంతరాలు తెలిపేందుకు అవకాశం ఇవ్వాలన్న అనురాగ్ ధండా
-సెప్టెంబర్ 1--7 దరఖాస్తుల్లో చద్దా పేరు లేదని వెల్లడి
-ఏప్రిల్ 24న బీజేపీలో చేరిన రాఘవ్ చద్దా




న్యూఢిల్లీ:
రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా మరోసారి ఆమ్ ఆద్మీ పార్టీ పై మండిపడ్డారు. 'సర్' వివాదంపై స్పందించిన ఆయన తన మాజీ ప్రేయసిలా ఆ పార్టీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. ఢిల్లీ ఓటర్ల జాబితాలో తన పేరును ఎలా చేర్చారు? అని ఆప్ ప్రశ్నించడంపై ఆగ్రహానికి గురైన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. చత్తీస్‌గఢ్‌లో మాట్లాడిన ఎంపీ తాను ఆ పార్టీని వదిలేసినా.. సిగ్గులేకుండా తన వెంటపడుతోందని కౌంటర్ ఇచ్చారు.ఆమ్ ఆద్మీ పార్టీ సర్ విషయంలో పదేపదే తన పేరును ప్రస్తావించడంపై ఎంపీ రాఘవ్ చద్దా భగ్గుమన్నారు. ఆ పార్టీ తన గురించి కలలు కంటోందని, తాను పార్టీ నుంచి వెళ్లిపోయినా సరే ఇంకా తన పేరునే తలుస్తోందని ఆయన ధ్వజమెత్తారు. 'నా గురించి ఆప్ కలలు కంటోంది. నేను వారి కలలో దెయ్యంలా కనిపిస్తున్నా. అందుకే పదేపదే రాఘవ్ చద్దా.. రాఘవ్ చద్దా అని పగలు రాత్రి కలువరిస్తోంది. చెప్పాలంటే.. నా మాజీ ప్రేయసిలా ఆ పార్టీ వ్యవహరిస్తోంది. ప్రియుడు తనదారి తాను చూసుకున్నా సరే వదలడం లేదు. ఆప్ నేతలు ఏదో రోజు నా కోసం తమ నరాలు కోసుకుంటారని అనిపిస్తోంది. ఈ విషయం గురించి నేను ఆందోళన చెందుతున్నా ' అని ఆప్ పార్టీ నేతలకు చద్దా చురకలు అంటించాడు.ఢిల్లీ ఓటర్ల జాబితాలో రాఘవ్ చద్దా పేరును చేర్చడంపై ఆప్ మండిపడుతోంది. ఓటర్ల లిస్టులో చద్దా పేరు ఎలా ఉంది? అని ఎన్నికల సంఘాన్ని ఆప్ నేతలు ప్రశ్నించారు. ఎంపీ దరఖాస్తు చేసిన ఫామ్ 6ను బహిర్గతం చేయాలని, అభ్యంతరాలు తెలిపేందుకు తమకు అవకాశం ఇవ్వాలని ఆప్ జాతీయ మీడియా ఇన్‌ఛార్జ్ అనురాగ్ ధండా ఈసీని కోరారు.రాజిందర్ నగర్ నియోజకవర్గంలో సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకూ అందిన ఫామ్ 6 దరఖాస్తుల్లో చద్దా పేరు లేదని ఆయన ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. ఒకవేళ ఇదే ఫామ్ కింద ఎంపీ పేరు నమోదు చేసినట్టైతే.. ఎప్పుడు చేశారు? అనేది తమకు స్పష్టత ఇవ్వాలి'అని అనురాగ్ ధండా డిమాండ్ చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 24వ తేదీన రాఘవ్ చద్దా బీజేపీలో చేరిన విషయం తెలిసిందే.

# బ్రిక్స్ సదస్సుకు సర్వం సిద్ధం

**రేపట్నుంచి రెండ్రోజుల పాటు శిఖరాగ్ర సదస్సు**
**చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ సహా గ్లోబల్ సౌత్ నేతల హాజరు**
**ఏడేళ్ల తరువాత జిన్‌పింగ్ ఇండియాకు రావడం ఇదే తొలిసారి**
**ప్రధాని మోదీతో జిన్‌పింగ్ ముఖాముఖి చర్చించే అవకాశం**




న్యూఢిల్లీ:
ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో వ్యూహాత్మక సమతుల్యతను సాధించే ప్రయత్నంలో భాగంగా శనివారం నుంచి రెండ్రోజుల పాటు (12, 13 తేదీల్లో) న్యూఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ దేశాల 18వ శిఖర సమ్మేళనం2026 సదస్సును భారత్ కీలక వేదికగా ఉపయోగించుకోనుంది. ఆర్థిక వృద్ధికి బ్రిక్స్ ను పరిపూరక శక్తిగా నిలబెట్టడం, గ్లోబల్ సౌత్ దేశాల ప్రధాన అభివృద్ధి ప్రాధాన్యతల్లో ముఖ్యమైన ఆహారం, ఇంధన, సరఫరా గొలుసుల భద్రతకు రక్షణ కల్పించడంపై భారత్ దృష్టి సారిస్తోంది. సదస్సుకు ఏర్పాట్లు తుది దశకు చేరుకున్న నేపథ్యంలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ హాజరవుతున్నట్లు ధృవీకరించింది. 7సంవత్సరాల తర్వాత జిన్‌పింగ్ భారత్ కు వస్తున్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, రష్యా తరువాత 13లో అధ్యక్షుడు వ్లాదిమీర్ పుతిన్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు రామాఫోసా, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రభోవో సుబియాంటో సహా పలువురు కీలక నేతలు ఈ సదస్సుకు హాజరుకానున్నారు.

బ్రిక్స్ థీమ్ ఇదే..
భారత్ అధ్యక్షతన బ్రిక్స్ కు 'స్థితిస్థాపకత, ఆవిష్కరణలు, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం' అనే థీమ్‌ను నిర్ణయించారు. 'మానవత్వమే ప్రధానం' అనే స్ఫూర్తిని ఈ థీమ్ ప్రతిబింబిస్తోంది. సదస్సుకు రెండో రోజులు మిగిలి ఉండటంతో బ్రిక్స్ దేశాలు సంయుక్త ప్రకటనపై ఏకాభిప్రాయానికి వచ్చాయా అనేది ఇంకా స్పష్టంగా తెలియడం లేదు. పశ్చిమాసియా సంక్షోభంపై ఇరాన్, యుఏఈ మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. అయితే బ్రిక్స్ నిర్ణయాలు ఏకాభిప్రాయం ఆధారంగా తీసుకుంటుంది. స్థితిస్థాపకత అంశం కింద ఆరోగ్యం, వ్యవసాయం, ఆహారం, ఇంధనం, విపత్తుల ముప్పు తగ్గింపు, సరఫరా గొలుసు వంటి రంగాల్లో సామూహిక సహకారాన్ని బలోపేతం చేయడంలో భారత్ దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, అనుసంధానం, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం రంగాల్లో సహకారాన్ని పెంచడం కూడా సదస్సు ఎజెండాలో కీలకంగా ఉంటుందని తెలిపారు. ఉమ్మడి ప్రాధాన్యతలపై బ్రిక్స్ దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయడం, పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన ప్రపంచ, ప్రాంతీయ అంశాలపై అభిప్రాయాలు పంచుకోవడం కూడా నేతల చర్చల్లో ఉంటుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఇఎ) తెలిపింది. తొలుత బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాలతో ఏర్పడిన బ్రిక్స్ ఇప్పుడు ప్రపంచంలోని 11 ప్రధాన వర్ధమాన ఆర్థిక వ్యవస్థలను ఒకచోట చేర్చి ప్రస్తుతం ప్రభావవంతమైన కూటమిగా ఎదిగింది. ప్రపంచ జనాభాలో సుమారు 49.5 శాతం, ప్రపంచ జీడీపీలో దాదాపు 40 శాతం, ప్రపంచ వాణిజ్యంలో సుమారు 26 శాతం బ్రిక్స్ దేశాల వాటా ఉంది. బ్రిక్స్ వ్యవస్థాపక దేశమైన భారత్ గతంలో 2012, 2016, 2021లో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టింది. 2026 జనవరి 1న నాలుగోసారి బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించింది.

# కేంద్రం నిధులు రెండేండ్లుగా బంద్

(మొదటి తరువాయి)

పంచాయతీలకు ప్రతినెలా రూ.54 కోట్ల మేర నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్టు తెలియజేశారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా పంచాయతీ భవనాల నిర్మాణం చేస్తున్నట్టు ప్రకటించారు. గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూర్చుకునే అధికారం ఇచ్చినట్టు స్పష్టం చేశారు. కేంద, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పాటు పంచాయతీల సొంత ఆదాయం సమీప జాతీయ్య బ్యాంకు, సహకార బ్యాంకు, పోస్టాఫీసులో జమ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టి పంచాయతీరాజ్ శాఖ చట్ట సవరణ బిల్లుపై గురువారం అసెంబ్లీతో పాటు మండలిలోనూ చర్చ జరిగింది. చర్చ అనంతరం ఉభయ సభల్లోనూ బిల్లు ఆమోదం పొందింది. దీంతో నిధుల వినియోగంలో పంచాయతీ లకు స్వేచ్ఛ లభించినట్లయింది. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన అసెంబ్లీలో బిల్లుపై చర్చలో పలువురు శాసనసభ్యులు పాల్గొన్నారు.మంత్రి సీతక్క చర్చ ముగింపు అనంతరం మాట్లాడుతూ పంచాయతీలకు సంబంధించిన నిధులను ట్రెజరీల్లో ఉంచటం మూలంగా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. ప్రభుత్వాల నిధులు వినియోగించడంలో అనేక నిబంధనలు అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని చెప్పారు. సర్పంచులు కష్టాలు పడుతున్నారని వివరించారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 సవరణకు అసెంబ్లీలో ప్రతిపాదించినట్టు వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పల్లెలు, పట్టణాలకు మధ్య వివక్ష చూపిందని విమర్శించారు. పట్టణాల విషయంలో నిధులు బ్యాంకుల్లో వేయడానికి సవరణ చేసిందనీ, గ్రామీణ ప్రాంతాలకు ఆ స్వేచ్ఛను ఇవ్వలేదని చెప్పారు. సర్పంచుల విజ్ఞప్తి మేరకు చట్టసవరణ చేస్తున్నట్టు వివరించారు. స్థానిక అధికారుల పర్యవేక్షణ మేరకు నిధులను వినియోగించుకోవచ్చని వివరించారు. ఎలాంటి దుర్వినియోగానికి అవకాశం లేదని అన్నారు. ఈ నిధులను ప్రభుత్వ జాతీయ బ్యాంకులు, సహకార బ్యాంకులు, పోస్టాఫీసుల్లో జమ చేయడానికి ఈ బిల్లు అవకాశం కల్పిస్తుందని చెప్పారు. ప్రయివేటు బ్యాంకుల్లో జయచేయడానికి వీలులేదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని చెప్పారు. ఎంపీడీవో ఆఫీసుల నిర్మాణానికి సైతం నిధులు ఇస్తున్నట్టు చెప్పారు. గ్రామాల్లో రోడ్లు వేయడానికి అటవీ అనుమతుల పేర సమస్యలు వస్తున్నాయని చెప్పారు. త్వరలోనే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. గ్రామసభల్లో తీర్మానం చేసుకుని అందుబాటులో ఉన్న ఉన్న నిధులను స్వేచ్ఛగా ఉపయోగించుకునే అధికారం ఈ బిల్లు పంచాయతీలకు వస్తుందన్నారు. సభ్యులు భూపతిరెడ్డి, పాల్వాయి హరీష్, విజయ రమణారావు, మాజిద్ హుస్సేన్, పాయల్ శంకర్, గండ్ర సత్యనారాయణ, చిక్కుడు వంశీకృష్ణ, వీర్లపల్లి శంకర్, రామ్మోహన్‌రెడ్డి బిల్లుపై చర్చలో పాల్గొన్నారు. పంచాయతీల అభివృద్ధిలో నిధుల ఫ్రీజింగ్ ఆటంకంగా ఉందని చెప్పారు. ఏడాదిలో దాదాపు 11 నెలలకుపైగా ఫ్రీజింగ్ ఉంటే స్థానిక సంస్థలు ఎలా స్వయం సమృద్ధిని సాధిస్తాయని ప్రశ్నించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, వనరులు పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన వందరోజుల ప్రణాళిక గ్రామాల్లో సమర్థవంతంగా అమలైందని చెప్పారు. ఈ విషయంలో వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్ శాఖలు చురుగ్గా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# డంపింగ్ యార్డుతో ప్రజల జీవితాలు విధ్వంసమే!

**-డంపింగ్ యార్డు రద్దు కొరకు ఐక్యంగా పోరాడుదాం।**

**-హైదరాబాద్ బషీర్ భాగ్ లో జరిగిన కార్యక్రమంలో పర్యాయవరణ వేత్తలు, మేధావులు.**







**తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 10 (జర్నలిస్ట్ డైరీ) :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో డంపింగ్ యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తూ హైదరాబాద్ బషీర్ బాగ్ లో సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పర్యాయవరణ వేత్తలు, మేధావులు పి,వివిధ రాజకీయ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ఈ డంపింగ్ యార్డు రద్దు కొరకు పోరాడాలని ఐక్యంగా తీర్మానం చేశారు. ఈ సమావేశానికి డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ రాంబల్ నాయక్ మరియు తెలంగాణ సమాఖ్య ఛైర్మన్ కరుణాకర్ దేశాయ్ లు అధ్యక్షత వహించగా జాక్ కన్వీనర్ పినపాక ప్రభాకర్, కో ఆర్డినేటర్లు తిరుమలయ్య , టీజీ శ్రీనివాస్ లు సమన్మయ కర్తలుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వాలు ప్రజల కోసం కాకుండా కార్పొరేట్ కంపెనీల కోసం పనిచేస్తున్నాయని , ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఇంటింటికీ తిరిగి హామీలిస్తూ ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చాయి. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి తమ స్వార్థ ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నాయని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం దగ్గర చెత్త నిర్వహణకు సరైన విధానం లేదని, డంపింగ్ యార్డు వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యవసాయం మొత్తం దెబ్బతిని పోతుందని,పచ్చని పంట పొలాలు మధ్యాన ఏర్పాటు చేయడం మూర్ఖత్వపు చర్యగా అభివర్ణించారు, పేద ప్రజల జీవితాలను విధ్వంసం చేసేందుకు రకరకాల ప్రాజెక్టులు అభివృద్ధి పేరిట వాళ్ల సంపాదన పెంచుకుంటున్నారు అని ఆగ్రహం వ్యక్తంచేశారు.

సిద్దాపూర్ ఏర్పాటు చేయటం ద్వారా ఆ డంపింగ్ యార్డు లో దుర్వాసన దుర్గంధం చెత్తనుండి విడుదలయ్యే లిచీ ద్వారా భూగర్భ జలాలు మొత్తం కలుషితం అవుతుంది. చెరువులు కాలుష్యం భారిన పడతాయని పతానీకరణ పల్లెలను నాశనం చేస్తాయి. ఏవో టౌన్ పేరుతో తీస్తున్న డంపింగ్ యార్డు ఒక బూటకం . ఎక్కడా అలాంటి ప్రయోగాలు విజయవంతం కాలేదు. ప్రకృతిని కాపాడుకోవాలని ప్రకృతిని విధ్వంసం చేస్తే మానవ మనుగడ కొనసాగదని తెలిపారు. డంపింగ్ యార్డు వల్ల మానవ మనుగడ తో పాటు సకల జీవ రాశులకు ప్రమాదం పొంచివుంది. ఈ డంపింగ్ యార్డు కు వ్యతిరేకంగా జరిగే నష్టాలను చర్చించి అందరినీ ఉద్యమంలోకి సమీకరించి , ఉద్యమంలో మహిళలను యువకులను కీలకంగా వ్యవహరించే విధంగా చైతన్యం కలిగించేలా చూడాలని, అందరం ఐక్యంగా నిలబడి డంపింగ్ యార్డు ఏర్పాటు కు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ప్రజలు డిమాండ్ చేస్తున్నటువంటి ఉపాధి ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలు మరియు సాగునీటి ప్రాజెక్టులు కాకుండా కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చే విధంగా ప్రభుత్వ విధానాలు రూపొందిస్తున్నారని, సిద్దాపూర్ మరియు పరిసర గ్రామాల ప్రజలు ఒంటరిగా లేరని మేమందరం మీకు అండగా ఉన్నామని అందరం కలసి ఇలాంటి డంపింగ్ యార్డులను మరియు ప్రజలకు నష్టం చేకూర్చే పరిశ్రమలకు వ్యతిరేకంగా పోరాడుదామని సంఘీభావం తెలిపారు.

ఈ కార్యక్రమంలో పర్యావరణ వేత్తలు ప్రో బీవీ సుబ్బారావు, ప్రో బాబురావు, ప్రో పిట్టల రవి , ప్రో దొంతి నరసింహ రెడ్డి, ప్రో విజయ్ , ఎంవీ రెడ్డి ఐఏఎస్ మాజీ కలెక్టర్, మాజీ శాసన సభ్యులు అంజయ్య యాదవ్, సిపిఐ ఎంఎల్సీ నెల్లికంటి సత్యం , ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సంధ్య, చైతన్య మహిళా సంఘం అధ్యక్షురాలు జ్యోతి, తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షులు అంబటి నాగయ్య, టీజేఎఫ్ అధ్యక్షుడు పల్లె రవి కుమార్, త్రైక మాజీ ఛైర్మన్ రామచంద్ర నాయక్, మరియు పాలమూరు అధ్యయన వేదిక రాఘవా చారి, పౌరహక్కుల సంఘం నారాయణ రావు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాగభూషణం , ప్రజా కళా మండలి జాన్, షోయబ్, సందీప్ రాజ్, దామోదర్ రెడ్డి, లక్ష్మయ్య, సామాజిక వేత్త సజయా, సయీద్ రఫీ సినిమా డైరెక్టర్ , సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్, వైఎం తండా సర్పంచ్ గోవింద్ నాయక్ మరియు జాక్ నాయకులు అబ్దుల్ రాబ్ జామీ, దొడ్డి శ్రీనివాస్, రవీంద్రనాథ్ , అర్జునప్ప , శ్రీనివాస్ రెడ్డి, బాలయ్య, రాంచందర్, నగేష్ , ఆకాష్ నాయక్ , పసుపుల ప్రశాంత్, రాజేందర్ రెడ్డి, శ్రీధర్ చారి, రంజిత, భూక్యా నాయక్, గని మహేష్ , రామదాస్ , రవి మరియు సిద్దాపూర్ పరిసర గ్రామ రైతులు , యువకులు పాల్గొన్నారు .

## రాష్ట్ర, జిల్లా అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలిసిన తలారి సత్యనారాయణ



**యాచారం, (సెప్టెంబర్ 10 ) జర్నలిస్ట్ డైరీ..** యాచారం మండల కేంద్రంలో వార్డు మెంబర్ల ఫోరం మండల అధ్యక్షులు తలారి సత్యనారాయణ, రాష్ట్ర అధ్యక్షురాలు నాగవల్లి జ్యోతి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గ్యార సురేష్‌ను గురువారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా వార్డు మెంబర్ల సమస్యలు, వారి హక్కులు, స్థానిక సంస్థల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. వార్డు మెంబర్ల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు ఐక్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వార్డు మెంబర్ల పాత్ర ఎంతో కీలకమని నాయకులు అన్నారు. వార్డు మెంబర్లకు ఎదురవుతున్న సమస్యలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు, పలువురు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్టులు



**ఇబ్రహీంపట్నం ( సెప్టెంబర్ 10) జర్నలిస్ట్ డైరీ.** అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో విద్యార్థుల సమస్యలపై ఆందోళన కార్యక్రమాలకు బీఆర్ఎస్వీ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పలువురు బీఆర్ఎస్వీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలల ఎత్తివేతను వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్వీ రాష్ట్ర కమిటీ ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఆర్ఎస్వీ అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, మున్సిపాలిటీ అధ్యక్షులు మడుపు శివ సాయి, రాష్ట్ర నాయకులు పి. రాజు కుమార్, మంచాల మండల అధ్యక్షులు బొట్టు ప్రవీణ్ నాయక్, బన్నీ గౌడ్, పి. తీర్మల్ రెడ్డి, ప్రసాద్ గౌడ్ తదితరులను అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులు నిట్టు జగదీశ్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలపై శాంతియుతంగా ఆందోళనలు చేపడుతుంటే ముందస్తు అరెస్టులతో తమ గొంతును అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపించారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం అరెస్టు చేసిన నాయకులను సొంత పూచీకత్తుపై పోలీసులు విడుదల చేసినట్లు తెలిపారు.

## గోల్డెన్ తులిప్ కాలనీ పార్క్ లో జరిగిన వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో పాల్గొన్న గాంధీ.



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10 (జర్నలిస్ట్ డైరీ) :** కొండాపూర్ డివిజన్ పరిధిలోని గోల్డెన్ తులిప్ కాలనీ పార్క్ లో జరిగిన వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా డివిజన్ పరిధిలోని కాలనీలలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఐఏఎస్ అధికారి జి. సృజన, జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మలెంపాటి , డీసీ సేవా ఇస్లావత్, తాజా మాజీ కార్పొరేటర్ శ్రీ హమీద్ పటేల్ మరియు సీఎంసీ పలు విభాగాల అధికారులు , కాలనీల రేసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి సమీక్షా సమావేశం జరిపిన పియేసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా కొండాపూర్ వార్డు పరిధిలోని కాలనీల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో సీఎంసీ అధికారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించుకోవడం జరిగినది.కాలనీల వాసులు పలు సమస్యలను మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులను కమిషనర్ గారి దృష్టికి , నా దృష్టికి తీసుకురావడం జరిగినది అని తెలియచేసారు. కాలనీల సమస్యలను ప్రథమ ప్రాధాన్యత గా తీసుకొని త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని, పనులలో అలసత్వం ప్రదర్శించకుండా త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని తెలియచేసారు.

కొండాపూర్ వార్డు పరిధి లోనీ రోడ్లు, డ్రైనేజీ , విధి దీపాలు, మంచి నీటి వంటి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని, పార్క్ లను అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో సుందర శోభిత వనంలు గా తీర్చిదిద్దుతామని, ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేస్తామని , పిల్లలు, వృద్ధులు సేద తీరడానికి అనువుగా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తామని, కాలనీలలో ప్రజలకు చక్కటి ఆహ్లాదకమైన , ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని తెలియచేసారు

అదేవిధంగాకొండాపూర్ వార్డు పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన తో చర్చించడం జరిగింది , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, సీసీ రోడ్ల కు నిదులు మంజూరి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని అసంపూర్తిగా మిగిలిపోయిన నాలల విస్తరణ పనులు చేపట్టాలని, నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, పార్క్ ల అభివృద్ధి మరియు సుందరీకరణ చేపట్టాలని, పనులలో ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి కాలనీ లో పార్క్ లను అభివృద్ధి చేయాలని , ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది.

ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేస్తామని, కొండాపూర్ వార్డు ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయ షేక్తుల కృషి చేస్తానని తెలియచేసారు.

ప్రతి కాలనీలో ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత ను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, వర్షపు నీటి ని ఒడిసి పట్టుకోవాలని, ఇంటి ఆవరణ ప్రాంతంలో ఇంకుడు గుంత ను ఏర్పాటు చేసుకొని ప్రతి కాలనీ కి ఆదర్శంగా నిలవాలని ఒక సామాజిక బాధ్యత గా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని , మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తడి చేత పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య ఆటో సిబ్బందికి అందచేయాలని, పారిశుధ్య సిబ్బంది కాలనీలలో పేరుకుపోయిన చెత్త చెదరం ,మట్టి కుప్పలను ఎప్పటికప్పుడు తొలగించాలని, చక్కటి ఆహ్లదకరమైన వాతావరణంను అందించాలని తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో సీఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు. టౌన్ ప్లానింగ్ విభాగం, జలమండలి విభాగం మరియు నాయకులు , కార్యకర్తలు, కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అత్తపై కోడలి కక్ష.. పట్టా పాస్‌బుక్ లాక్కొని వేధింపులు!..

**-కూతురికి వాటా ఇస్తానన్నందుకు చిత్ర హింసలు.**

**-న్యాయం చేయాలంటూ వృద్ధురాలి కన్నీటి పర్వం.**





**జర్నలిస్ట్ డైరీ,పూడూర్, సెప్టెంబర్ 10** ఆస్తిలో కూతురికి వాటా ఇస్తానన్న ఒకే ఒక్క కారణంతో కోడలు తనను తీవ్ర మానసిక, శారీరక క్షోభకు గురిచేస్తోందని ఓ వృద్ధురాలు కన్నీటిపర్యంతమైంది. వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం మంచన్ పల్లి గ్రామానికి చెందిన ఔసుల నర్సమ్మ తన కోడలు సరితపై తీవ్ర ఆరోపణలు చేశారు. బాధితురాలి వివరాల ప్రకారం.. తన కూతురు కలమ్మకు చట్ట పరంగా రావలసిన వట ఆస్తిలో కొంత వాటా ఇస్తానని చెప్పడంతో కోడలు సరిత తనపై తీవ్ర కక్ష పెంచుకుందని . అప్పటినుంచి ఇంట్లో తనకు సరైన తిండి పెట్టకుండా భయభ్రాంతులకు గురిచేస్తోందని నర్సమ్మ వాపోయారు. అంతేకాకుండా తన పేరుపై ఉన్న వ్యవసాయ భూమి పట్టాదారు పాస్‌బుక్‌ను బలవంతంగా లాక్కుందని, ఆ భూమిపై వచ్చే కౌలు డబ్బులను కూడా మొత్తం కోడలే కాజేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కోడలి వేధింపులు తాళలేక గత రెండు, మూడు నెలలుగా నర్సమ్మ తన కూతురు కలమ్మ, అల్లుడు బ్రహ్మాచారి వద్దే ఆశ్రయం పొందుతున్నారు. కూతురు, అల్లుడే తన బాగోగులు చూసుకుంటూ ఆదుకుంటున్నారని ఆమె తెలిపారు. పట్టాదారు పాస్‌బుక్‌ను లాక్కొని, అన్నం పెట్టకుండా చిత్రహింసలకు గురిచేస్తున్న కోడలు సరితపై అధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, తనకు రావలసిన ఆస్తిని, పాస్‌బుక్‌ను ఇప్పించి న్యాయం చేయాలని నర్సమ్మ అధికారులను వేడుకున్నారు...

## ఎల్బీనగర్ ఇంచార్జి ఏసీపీ రవీందర్రెడ్డి శుభాక్షాంక్షలు తెలిపిన నాననాల జ్ఞానేశ్వర్ యాదవ్..



**జర్నలిస్ట్ డైరీ: ఆర్కేపురం:** మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎల్బీనగర్ డివిజన్ పోలీస్ స్టేషన్ నూతనంగా ఇంచార్జి ఏసీపీ గా బాధ్యతలు స్వీకరించిన రవీందర్రెడ్డిని గురువారం మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నానవాల జ్ఞానేశ్వర్ యాదవ్. నాయకులు శేఖర్ ముదిరాజ్లు కలిసి పుష్పగుచ్చంగా ఇచ్చి శాలువతో ఘనంగా సత్కరించారు.

## మట్టి వినాయకుల ను పూజిద్దాం.... పర్యావరణం ను పరిరక్షిద్దాం .. ఆరెకపూడి గాంధీ .

**- హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ అభినందనీయం ఆరెక పూడి గాంధీ**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10 (జర్నలిస్ట్ డైరీ) :**
వినాయకచవితి పర్వదినం ను పురస్కరించుకుని హోఫ్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 6,500 మట్టి వినాయకుల ప్రతిమలను ఉచితంగా పంపిణీ కార్యక్రమం ను వివేకానంద నగర్ లో పియేసి చైర్మన్ గాంధీ నివాసంలో ప్రారంభించి, పంపిణీ చేసిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ
ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రజలందరికీ వినాయక చవితి శు భాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక భాధ్యత అని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మట్టి వినాయకులను పూజించాలని, చెరువులను కలుషితం కాకుండా చూడాలని, చెరువులను సంరక్షించుకోవాలని, మొక్కలు పెంచాలని హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 12 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం చాలా గొప్ప విషయం అని , మట్టి వినాయకుల పంపిణీ నీ చేయడం పట్ల హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ ని ప్రత్యేకంగా అభినందించారు.
ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం 6,500 మట్టి వినాయకుల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యుడు బసిరెడ్డి మధూసుధన్ రెడ్డి, సింగదాసరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం - షాద్ నగర్ ఎమ్మెల్యే, వీర్లపల్లి శంకర్



**తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 10 (జర్నలిస్ట్ డైరీ) :**
హైదరాబాద్‌లోని రవీంద్రభారతి మినీ హాల్‌లో రజక కో–ఆపరేటివ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. భూస్వాముల పెత్తందారీ విధానాలను ధైర్యంగా ఎదిరించి, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆమె చూపిన ధైర్యం, పోరాట పటిమ, ఆత్మగౌరవ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆమె ఆశయాల సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, రజక కో–ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ అజయ్, వైస్ చైర్మన్ బంగారు బాబుతో పాటు రజక సంఘాల నాయకులు, ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరిగేలా పటిష్ట ఏర్పాట్లు

**-షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్**
**-బోబిలి చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10 (జర్నలిస్ట్ డైరీ) :**
షాద్‌నగర్ పురపాలక సంఘం పరిధిలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను పురపాలక సంఘం చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, కమిషనర్ సునీత రెడ్డిలు గురువారం బోబిలి చెరువు వద్ద పరిశీలించారు. నిమజ్జనానికి తరలివచ్చే భక్తులకు, గణేష్ విగ్రహాల ఊరేగింపులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. చెరువు పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యం, విద్యుత్, వెలుగుల ఏర్పాటు, భద్రతా చర్యలు, వాహనాల రాకపోకల నియంత్రణ తదితర అంశాలను పరిశీలించారు.
గణేష్ నిమజ్జన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చైర్మన్, కమిషనర్ సూచించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, ప్రజలు అధికారులకు సహకరిస్తూ ప్రశాంత వాతావరణంలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## తిరుమల శ్రీవారికి రికార్డు స్థాయిలో ఆదాయం..

# ఇవాళ ఒక్కరోజే రూ.6.93 కోట్లు

**-శ్రీవారి హుండీలో కాసుల గలగల**
**-రూ. 6 కోట్లు దాటడం ఇది నాలుగోసారి మాత్రమేనని తెలిపిన అధికారులు**
**-ఇప్పటివరకు అత్యధికంగా 2023లో రూ. 7.68 కోట్లుగా నమోదైన ఆదాయం**
**-2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ. 1,738 కోట్లు దాటిన హుండీ ఆదాయం**



**తిరుమల,ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :**
కలియుగ దైవం తిరుమల
శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు సమర్పించే కానుకల ప్రవాహం కొనసాగుతోంది. తాజాగా, శ్రీవారి హుండీ ఆదాయం మరోసారి రికార్డు స్థాయికి చేరింది. గురువారం ఒక్కరోజే రూ. 6.93 కోట్ల ఆదాయం లభించినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. ఇది ఇటీవలి కాలంలో నమోదైన అత్యధిక ఒక్కరోజు ఆదాయాలలో ఒకటి కావడం విశేషం.

**హుండీ ఆదాయం రూ. 6 కోట్ల మార్కును దాటడం ఇది నాలుగోసారి**
గతంలో కేవలం మూడు సార్లు మాత్రమే హుండీ ఆదాయం రూ. 6 కోట్ల మార్కును దాటిందని, ఇప్పుడు ఇది నాలుగోసారి అని అధికారులు పేర్కొన్నారు. తిరుమల చరిత్రలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక ఒక్కరోజు హుండీ ఆదాయం 2023 జనవరి 2న వైకుంఠ ఏకాదశి పర్వదినాన వచ్చిన రూ. 7.68 కోట్లు. ఆ తర్వాత ఇదే అత్యధిక మొత్తం కావడం గమనార్హం. గతంలో 2022 అక్టోబర్‌లో రూ. 6.31 కోట్లు, 2018 జూలైలో రూ. 6.28 కోట్ల చొప్పున ఆదాయం సమకూరింది. ఇటీవల 2026 ఆగస్టు నెలలో కూడా ఒకేరోజు రూ. 6.1 కోట్ల ఆదాయం వచ్చింది.

**గణనీయంగా పెరుగుతోన్న శ్రీవారి ఆదాయం..**
వార్షికంగా చూస్తే, శ్రీవారి ఆదాయం గణనీయంగా పెరుగుతోంది 2025–26 ఆర్థిక సంవత్సరంలో శ్రీవారి హుండీ ద్వారా సుమారు రూ. 1,738 కోట్ల ఆదాయం నమోదైంది. సాధారణ రోజుల్లో శ్రీవారి హుండీకి సగటున రూ. 3 నుంచి 5 కోట్ల వరకు ఆదాయం వస్తుంటుంది. ప్రపంచంలోనే అత్యంత సంపన్న హిందూ దేవాలయాల్లో ఒకటిగా పేరుగాంచిన తిరుమల క్షేత్రానికి భక్తులు నగదు, బంగారం, వెండి, విదేశీ కరెన్సీ రూపంలో భారీగా కానుకలు సమర్పిస్తుంటారు. ఈ నిధులను టీటీడీ ఆలయ నిర్వహణ, అభివృద్ధి, అన్నప్రసాద వితరణ, ఇతర ధార్మిక సేవా కార్యక్రమాలకు వినియోగిస్తుంది

# నర్సీపట్నంలో ఘనంగా 'జయహో బీసీ' కృతజ్ఞతా సభ

**-స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు**
**-నర్సీపట్నంలో 'జయహో బీసీ' కృతజ్ఞతా సభ**
**-ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు, లోకేశ్ వరకు బీసీలకు టీడీపీ అండగా నిలిచిందని నేతల ప్రసంగం**
**-గత వైసీపీ ప్రభుత్వం రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి బీసీలకు అన్యాయం చేసిందని విమర్శలు**
**-రాబోయే స్థానిక ఎన్నికల్లో సమర్థులైన బీసీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపు**



**నర్సీపట్నం,ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :**
ఏపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరించినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ నర్సీపట్నంలో 'జయహో బీసీ' పేరిట భారీ కృతజ్ఞతా సభ జరిగింది. అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాజ్యసభ సభ్యుడు చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి బీసీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రాష్ట్ర మంత్రులు, టీడీపీ అగ్రనేతలు హాజరై బీసీల సంక్షేమానికి, అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.
ఈ సందర్భంగా...


**స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ...**
టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు కాలం నుంచే బీసీలకు రాజ్యాధికారంలో పెద్దపీట వేశారని గుర్తుచేశారు. "గత గొడ్డలి ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి 16,800 మంది బీసీ నాయకులకు పదవులు లేకుండా చేసింది. కానీ, చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన మాట ప్రకారం మళ్లీ 34 శాతం రిజర్వేషన్లు కల్పించారు. దీనివల్ల దాదాపు 45,000 మంది బీసీలు సర్పంచులుగా, వేలాది మంది ఎంపీటీసీలుగా, వందలాది మంది మండల అధ్యక్షులుగా ఎన్నికయ్యే అవకాశం లభించింది" అని వివరించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామాల్లోని పెద్దలు సమర్థులైన, నిజాయితీపరులైన బీసీ అభ్యర్థులను ఎన్నుకోవాలని, వారికి పార్టీ అండగా ఉంటుందని పిలుపునిచ్చారు.

**రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ..**
ఇది బీసీల ఆత్మగౌరవ సభ అని అన్నారు. "1983కి ముందు బీసీల బతుకులు ఎలా ఉండేవో గుర్తుచేసుకోవాలి. ఎన్టీఆర్ పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి బీసీలకు నిజమైన స్వాతంత్ర్యం ఇచ్చారు. ఆయన 20 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, చంద్రబాబు నాయుడు దాన్ని 34 శాతానికి పెంచారు. కానీ జగన్మోహన్ రెడ్డి బీసీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి, వారిని అణచివేయాలని చూశారు. బీసీల రక్తంలో పసుపు ఉంది, భయపడే ప్రసక్తే లేదు" అని స్పష్టం చేశారు.

**టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ..**
బీసీల భవిష్యత్తుకు ఈ 34 శాతం రిజర్వేషన్లు బంగారు బాట వేస్తాయని అన్నారు. "గత ప్రభుత్వంలో బీసీ నాయకులపై రాజకీయ కక్షతో దాడులు చేసి, వారి ఆస్తులను ధ్వంసం చేశారు. ఇప్పుడు మన ప్రభుత్వం బీసీ రక్షణ చట్టం కోసం సబ్ కమిటీ వేసింది. రాజకీయంగా ఇంకా ప్రాతినిధ్యం లభించని బీసీ కులాలకు సైతం భవిష్యత్తులో అవకాశాలు కల్పిస్తాం. ఇది లోకేష్ గారి మాటగా హామీ ఇస్తున్నాం" అని తెలిపారు.
ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ,
పల్లకి మోసే బోయిలు కాదు, పల్లకీలో కూర్చునే నాయకులని నమ్మిన పార్టీ తెలుగుదేశం. బీసీల పేరు జపించడమే కాదు, వారికి అధికారంతో పాటు గౌరవం కట్టబెట్టిన పార్టీ టీడీపీ" అని అన్నారు. తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుంచి ఉత్తరాంధ్రలో కింజరాపు, గౌతు, అయ్యన్నపాత్రుడు వంటి ఎన్నో బీసీ కుటుంబాలకు రాజకీయ సుస్థిరత కల్పించిందని గుర్తు చేశారు.బీసీలకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు
ఈ కార్యక్రమంలో ఏపీ ఆయిల్ ఫెడ్ చైర్మన్ గండి బాబుజీ, అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, ఎమ్మెల్యేలు గోండు శంకర్, మామిడి గోవిందరావు, ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు పీవీజీ కుమార్, మల్ల సురేంద్ర తదితరులు ప్రసంగించారు. బీసీలకు రాజకీయంగా, సామాజికంగా అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలతో సభ ఉత్సాహభరితంగా సాగింది

# ఎన్నికల సమయంలో మా దగ్గర డబ్బులు తీసుకుని మమ్మల్నే విమర్శిస్తావా?..

**మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌పై కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఫైర్**
**-మంత్రి పదవి పోయినప్పటి నుంచి అనిల్ మతి భ్రమించి మాట్లాడుతున్నారన్న ప్రశాంతి రెడ్డి**
**-అనిల్ అక్రమాలకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని వెల్లడి**
**-నెల్లూరు ప్రజలు తంతే నరసరావుపేటలో పడ్డావని ఎద్దేవా..**



**నెల్లూరు, జిల్లా బ్యూరో,జర్నలిస్ట్ డైరీ :**
నెల్లూరు జిల్లా పొలిటికల్ హీట్‌ను మరింత పెంచుతూ.. టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిపై వైసీపీ నేత, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ చేసిన విమర్శలపై కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఘాటుగా స్పందించారు. వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో అనిల్ యాదవ్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ... ఆయనపై అక్రమ వసూళ్లు, దందాల ఆరోపణలతో విరుచుకుపడ్డారు. గతంలో సాయం కోసం వేమిరెడ్డి వద్దకు వచ్చి దండాలు పెట్టిన సంగతి అనిల్ మర్చిపోయారా? అని నిలదీశారు.

**మంత్రి పదవి పోయినప్పటి నుంచి..మతి భ్రమించి..**
మంత్రి పదవి పోయినప్పటి నుంచి అనిల్ కుమార్ యాదవ్ మతి భ్రమించి మాట్లాడుతున్నారని, ఆయన మంత్రిగా ఉన్న రెండేళ్ల కాలంలో చేసిన అనేక దందాలకు తమ వద్ద పూర్తి సాక్ష్యాలు ఉన్నాయని స్పష్టం చేశారు. మైనింగ్, క్వార్జ్ వ్యాపారాల్లో చేసిన అక్రమాలన్నీ త్వరలోనే బయటపెడతామని హెచ్చరించారు.
అక్రమ వసూళ్లు, వేధింపుల వల్లే తాము క్వార్జ్ వ్యాపారం నుండి తప్పుకోవాల్సి వచ్చింది..
అనిల్ కుమార్ యాదవ్ చేసిన అక్రమ వసూళ్లు, వేధింపుల వల్లే తాము క్వార్జ్ వ్యాపారం నుండి తప్పుకోవాల్సి వచ్చిందని చెప్పారు. సుమారు 76 మంది క్వార్జ్ వ్యాపారుల నుంచి అనిల్ వందల కోట్లు దోచుకున్నారని ఆరోపిస్తూ, దానికి సంబంధించిన పత్రాలు, ఆధారాలను మీడియా వేదికగా ప్రదర్శించారు.
రూప్ కుమార్‌ను ఎదుర్కొనే ధైర్యం లేకనే వేమిరెడ్డిపై అనవసర విమర్శలు..
'రూప్ కుమార్‌ను ఎదుర్కొనే ధైర్యం లేకనే వేమిరెడ్డిపై అనవసర విమర్శలు చేస్తున్నారు. ఎన్నికల సమయంలో మా దగ్గర నిధులు తీసుకుని, ఈ రోజు మమ్మల్నే విమర్శిస్తావా? నెల్లూరు ప్రజలు తంతే నరసరావుపేటలో పడ్డావు. అక్కడ ఓడిపోయి చెన్నై వెళ్లావు. జగన్ ఇప్పటికీ నీకు స్పష్టమైన రాజకీయ అడ్రస్ కూడా ఇవ్వలేదు" అని ఎద్దేవా చేశారు.

**ఆత్మపరిశీలన చేసుకోవాలి**
అనిల్‌ను నమ్ముకున్న ఖలీల్‌తో డిప్యూటీ మేయర్ పదవికి రాజీనామా చేయించారని, ఆయన వేధింపులకు తాళలేక ఆత్మహత్యకు సిద్ధపడిన ఓ కాంట్రాక్టర్‌ను తామే కాపాడామని ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. విమర్శలు చేసే ముందు మిమ్మల్ని మీరు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

## 'టీడీపీ' కార్యకర్త 'హత్య' కేసులో..
# కోర్టులో లొంగిపోయిన 'వైసీపీ' నేత

**-టీడీపీ కార్యకర్త బాలయ్య హత్య కేసులో కీలక నిందితుడు సత్యనారాయణ రెడ్డి**

**-నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో లొంగుబాటు**

**-14 రోజుల పాటు రిమాండ్ విధించిన కోర్టు**



**నాయుడుపేట,నెల్లూరు జిల్లా బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** నెల్లూరు, తిరుపతి జిల్లాల సరిహద్దు ప్రాంతంలో సంచలనం సృష్టించిన టీడీపీ కార్యకర్త బాలయ్య హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వైసీపీ నేత కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో లొంగిపోయారు. పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం ఆయనకు 14 రోజుల పాటు రిమాండ్ విధించారు. దీంతో, పోలీసులు ఆయనను భద్రత నడుమ నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు.

**అసలేం జరిగిందంటే...**
పెళ్లకూరు మండలం చిల్లకూరు ప్రాంతంలోని కాల్వలు, ప్రభుత్వ పోరంబోకు భూములను సత్యనారాయణ రెడ్డి ఆక్రమించారంటూ స్థానిక టీడీపీ నేతలు గతంలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారుల సంయుక్త సర్వేలో ఆక్రమణ నిజమేనని తేలింది. ఆక్రమిత స్థలంలో తన సొంత పొలానికి దారి వేసుకునేందుకు సత్యనారాయణరెడ్డి ప్రయత్నించగా టీడీపీ కార్యకర్త బాలయ్య సహా పలువురు అడ్డుకుని ప్రశ్నించారు. దీంతో ఆక్రోశానికి గురైన సత్యనారాయణరెడ్డి, తన అనుచరులతో కలిసి టీడీపీ నేతలపై దాడికి తెగబడ్డారు.
ఈ గొడవలో బాలయ్య ఛాతీపై ప్రత్యర్థులు పిడిగుద్దులతో విరుచుకుపడటంతో ఆయన తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు సత్యనారాయణ రెడ్డిని ఏ1 నిందితుడిగా చేర్చి కేసు నమోదు చేయగా... పోలీసు అరెస్టు నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించిన ఆయన చివరకు కోర్టులో లొంగిపోవాల్సి వచ్చింది

# 'నాగార్జున వర్సిటీ' "గోల్డెన్ జూబ్లీ"కి ప్రత్యేక గుర్తింపు... పోస్టల్ స్టాంపు'ను ఆవిష్కరించిన నారా లోకేశ్

**-ఆచార్య నాగార్జున వర్సిటీ 50 ఏళ్ల ప్రస్థానం**

**-స్వర్ణోత్సవ స్టాంప్ ఆవిష్కరణ**

**మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా విడుదల**

**-కార్యక్రమంలో పాల్గొన్న విద్యాశాఖ ఉన్నతాధికారులు, వర్సిటీ వీసీ**





**అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (ఏఎన్‌యూ) 50 ఏళ్ల ప్రస్థానానికి గుర్తుగా రూపొందించిన ప్రత్యేక పోస్టల్ స్టాంప్‌ను రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆవిష్కరించారు. గురువారం సచివాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. యూనివర్సిటీ స్వర్ణోత్సవ (గోల్డెన్ జూబ్లీ) వేడుకలు చిరకాలం గుర్తుండిపోయేలా ఈ ప్రత్యేక స్టాంప్‌ను రూపొందించినట్లు అధికారులు తెలిపారు.

**ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ...**
ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గోల్డెన్ జూబ్లీ వేడుకలను పురస్కరించుకుని ఈ ప్రత్యేక స్టాంప్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఆయన తన సోషల్ మీడియా ఖాతా ద్వారా కూడా పంచుకున్నారు. యూనివర్సిటీ 50 ఏళ్ల ప్రస్థానంలో సాధించిన విజయాలు, విద్యారంగానికి అందించిన సేవలను ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. స్వర్ణోత్సవాల నేపథ్యంలో చేపట్టనున్న ప్రత్యేక కార్యక్రమాల గురించి కూడా తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్యామలరావు, ఉన్నత విద్యామండలి కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. గంగాధర రావు, రెక్టార్ ఆర్. శివరామ్ ప్రసాద్, రిజిస్ట్రార్ జి. సింహాచలం సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# విద్యార్థుల మధ్య వివాదంలో ఒక్కరి గాయాలు..

**-కేసు నమోదు..**

**-ప్రిన్సిపాల్ ముందే విద్యార్థిపై 30 మంది దాడి..**

**-అవినాష్ డిగ్రీ కాలేజీలో ఉద్రిక్తత..**

**-వివాదాలకు కేరాఫ్ అవినాష్ కాలేజీ..**



**జర్నలిస్ట్ డైరీ ఎల్బీనగర్:** విద్యార్థుల మధ్య ఏర్పడిన వివాదంలో ఒకరికి గాయమైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు రేసుకుంది. సంఘటన వివరాల ప్రకారం.. ఉప్పల్ రామాంతపూర్ శ్రీనివాస్ పాల్స్ కాలనీలో ఉండే రాతకొండ సాయి వర్ధన్ (21) ఎల్బీనగర్ అవినాష్ డిగ్రీ కాలేజీలో కదువుతున్నాడు. ఈ నెల 8 వ తేదీన సాయంత్రం కాలేజీ సమీపుతో దక్కన్ రాయ్ సమీపంలో అతడు స్నేహితుడు ఆర్. శికాంత్తోతో కలిసి ఫ్రెషర్స్ డే వేడుకల కోసం డాన్స్ ప్రాక్టిస్ వస్తున్నాడు. ఆదే కాలేజీలో చదువుతున్న అభిలాష్. ఆజయ్. చిన్న అనే విద్యార్థులు వారితో ఆసభ్యకరంగా ప్రవర్తించి గొడవకు దిగారు. తొలుత ఆక్కడున్న కొందరు వారిని వారించడంతో ఆ ముగ్గురూ అక్కడ నుండి వెళ్లిపోయారు. కొంత సమయం తర్వాత వాళ్ళ మళ్లీ ఆక్కడికి చేరుకుని సాయినర్ధన్ పై కత్తితో దాడీ చేయడంతో అతడికి రక్త గాయముంది. సాంపవర్ధన్ దగ్గర ఉన్న 1గ్రాగ్రాము బంగారం బాక్కుని పారిపోయారు. దీంతో బాధితుడి ఫిర్యాదుతో ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చెస్తున్నాడు. ఇదిలా ఉండగా బుధవారం ఆది కాలేజీలో మరి కొందరు విద్యార్థుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణపై తమకు ఎలాంటి ఏర్యాదు అందలేదని ఎల్ బి న గర్ పోలీసులు తెలిపారు.

**ప్రిన్సిపాల్ ముందే విద్యార్థిపై ..**
ఎల్బీనగర్లోని ఆదివాన్ డిగ్రీ కాలేజీలో విద్యార్థుల మధ్య జరిగి గొడవ తీవ్ర ఉద్రికతకు దారితీసింది. కాలికి చెందిన విద్దరు విద్యార్థుల మధ్య జరిగిన గొడవలో మని కరణ్ కు చెందిన సుమారు 30 మందికి మంది కాలేజీకి వచ్చి గురువారం చిన్సిపాల్ సమక్షంలోనే ఓ విద్యార్థిపై దాడి చేసి చితకబాదినట్లు తెలిగింది. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లితండ్రులు కాలేజీ చేరుకుని ప్రిన్సిపాల్ సమక్షలోనే దాడి జరగడంవై తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. కాలేజీ ఫ్రాన్సిపాల్ ఆక్నప్పటికి విద్యార్థులపై దాడి ఎలా జరిగిందని బయటి వ్యక్తులు కాలేజీలోకి ఎలా వచ్చారని తల్లిద్రండులు ప్రశ్నిస్తున్నారు. కాలేజీలో భద్రతా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రిన్సిపాలు నిలదీసినట్లు సమాచారం.

**అమీనాష్ డిగ్రీ కాలేజీలో తరుచుగా గొడవలు... వివాదాలకు శిరాప్ అవినాష్ కాలేజీ)**
ఎతీ నగర్ లోని ఆనికాష్ డిగ్రీలో కాలేజీలో తరుచుగా గొడవలు చోటు చేసుకుంటున్నాయి. మేరే జెర్జెంట్ పట్టించుకోక పోవడంతో విద్యార్థులు రోడ్డు మీదకు వచ్చి వీధి రౌడిల్లా ప్రవర్తినున్నారు. ఇప్పటికే కాలేజీ వద్ద ఆనేక సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్లో పలు కేసులు నమోదు అయ్యాయి. ఈ సంఘటనపై కాలేజీ రేజ్మెంట్ ఎందుకు పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. పోలీసులు విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

## నాగోల్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు చిరంజీవి తో మరో ఇద్దరిపై ఎస్సీ ఎస్టి కేసు నమోదు...

### కులం పేరుతో దూషించి, చెదిరించారని ఫిర్యాదు.. ముగ్గురిపై కేసు



**జర్నలిస్టు డైరీ, నాగోల్:** కులం పేరుతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడటంతో పాటు బీర్ బాటిల్ తో దాడి చేసి గాయపరిచిన నాగోలు డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చెరుకు చిరంజీవితో పాటు మరో ఇద్దరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయిన సంఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది . బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం. నాగోలు గ్రామంకు చెందిన ఎం. శ్రవణ్ కుమార్ గత నెల 31 అర్ధరాత్రి సమయంలో అమ్మవారి పలహారం బండి ఊరిగేంపు సందర్భంగా గుడి నుంచి ఇంటికి తిరిగి వచ్చిన ఇంటి గేటుకు తాళం వేస్తుండగా, నాగోలుకు చెందిన చెరుకు చిరంజీవి గౌడ్, చెరుకు శ్రీధర్ గౌడ్, చెరుకు సంతోష్ గౌడ్ మరికొందరితో కలిపి వచ్చి కూలంపేరుతో దూషించి బీర్ సీసాలతో తన వైపు, ఇంటి వైపు విసిరి బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ క్రమంలో వీర్ బీపా వివరడంతో శ్రావణ్ కుమార్ కంటి కింది భాగంలో తగిలి తీవ్ర రక్తస్రావం అయింది. బయపడిన వెంటనే ఇంట్లోకి వెళ్లినప్పటికీ, నిందితులు ఇంటి బయట గొడవ చేస్తూ తనను, కుటుంబ సభ్యులను అసభ్య పదజాలంతో దూషించారవి, ఇంట్లో మహిళలు ఉన్నప్పటికీ వారి పట్ల కూడా దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. రాత్రి హాస్పిటల్ పోనివ్వకుండా మా ఇంటి వద్ద మద్యం మత్తులో ఉన్న యువకులను అడ్డుపెట్టి బయటకు వస్తే దాడి తేవే విధంగా ప్లాన్ చేశారని తెలిపారు. ఆనంతరం ఈనెల 1 తేదీ నేను కుటుంబ సభ్యులతో హాస్పిటల్ కు వెళ్లి చికిత్స వేయించుకున్నాని తెలిపారు. అదే రోజు నాగోలు పోలీవ్ స్టేషన్లో నాపైన దాడి చేసిన చిరంజీవి గౌడ్, శ్రీధర్ గౌడ్, సంతోష్ గౌడ్ పైన నాగోలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేయకుండా అంస్యం చేయడంతో మల్కాజిగిలి పోలీస్ కమిషనర్ సుమతి ఏర్యాదు చేయడంతో బుధవారం రాత్రి వారిపై ఎప్పీ, ఎస్టీ అట్రాసిటి శేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. తనకు, తన కుటుంబ సభ్యులకు నిందితుల నుంచి ప్రాణహాని ఉందని, తగిన రక్షణ కల్పించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, దాడికి పాల్పడిన వారిపై వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని శ్రవణ్ కుమార్ పోలీసులను కోరాడు.

# డీఎస్సీ కుంభకోణానికి సంబంధించిన ఆధారాలను ప్రజల ముందుకు తీసుకొస్తా..

**-మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్**

**-మెగా డీఎస్సీ ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయన్న జగన్**

**-స్పోర్ట్స్ కోటా నిబంధనలను ఎందుకు మార్చారని ప్రశ్న**

**-జూడో ఆట కింద 39 మందికి ఉద్యోగాలు ఇచ్చారని విమర్శ**



**తాడేపల్లి,అమరావతిఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయని వైసీపీ అధినేత జగన్ మరోసారి ఆరోపించారు. తప్పులను కప్పిపుచ్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని అన్నారు. శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అసత్యాలు ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. ఈ భారీ కుంభకోణానికి సంబంధించిన అన్ని ఆధారాలను త్వరలోనే సమగ్రంగా ప్రజల ముందుకు తీసుకొస్తానని స్పష్టం చేశారు.
ప్రశ్నపత్రాల తయారీ, పరీక్షల నిర్వహణ బాధ్యతలను ఒకే ఒక్క వ్యక్తికి/సంస్థకు ఎలా అప్పగిస్తారని జగన్ ప్రశ్నించారు. ఎస్‌సీఈఆర్‌టీ విభాగంలో పనిచేస్తున్న నవీన్ అనే అభ్యర్థికి ఫస్ట్ ర్యాంక్ ఎలా వచ్చింది? అసలు మొదటి ర్యాంక్ సాధించిన నవీన్‌కు ఉద్యోగం ఎందుకు నిరాకరించారు? అని ప్రశ్నించారు.

**స్పోర్ట్స్ కోటా నిబంధనలను ఎందుకు మార్చారు?**
జీవో నంబర్ 4, జీవో నంబర్ 47లను తీసుకొచ్చి స్పోర్ట్స్ కోటా నిబంధనలను ఎందుకు మార్చారు? పరీక్షలు నిర్వహించకుండానే 372 మందికి నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు కట్టబెట్టడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటి? అని ప్రశ్నించారు. 'జూడో' అనే ఆట కింద ఏకంగా 39 మందికి అక్రమంగా సర్టిఫికెట్లు సృష్టించి ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు.

**ప్రభుత్వం తాపత్రయ పడుతోందని జగన్ ఎద్దేవా**
మెగా డీఎస్సీ అక్రమాలపై తమ పార్టీ ఆధారాలతో సహా నిలదీస్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబుకు కోపం వచ్చి బీపీ పెరుగుతోందని, మంత్రి నారా లోకేశ్ ను కాపాడుకోవడానికి ప్రభుత్వం తాపత్రయ పడుతోందని జగన్ ఎద్దేవా చేశారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు



అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుతున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మరియు మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత ,బాపట్ల జిల్లా కలెక్టర్
**ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :**

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

## విజయవాడ బెంజ్ సర్కిల్ కొత్త ఫ్లైఓవర్ పై కారు దగ్ధం

-బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్‌పై కారులో అగ్నిప్రమాదం

-రిపేర్ తర్వాత టెస్ట్ డ్రైవ్ చేస్తుండగా చెలరేగిన మంటలు

-పొగలు గమనించి డ్రైవర్ అప్రమత్తం..

-తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్న మెకానిక్

-షార్ట్ సర్క్యూటే ప్రమాదానికి కారణమని పోలీసుల ప్రాథమిక అంచనా



**విజయవాడ,ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** విజయవాడ నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతమైన బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్‌పై తీవ్ర కలకలం రేగింది. టెస్ట్ డ్రైవ్ చేస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగి, అది పూర్తిగా దగ్ధమైంది. డ్రైవర్ అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే, నగరానికి చెందిన ఓ డాక్టర్ తన కారును మరమ్మతుల నిమిత్తం మహానాడు రోడ్డులోని ఓ మెకానిక్ షెడ్‌లో ఇచ్చారు. రిపేర్ల అనంతరం మెకానిక్ సురేశ్, కారును టెస్ట్ డ్రైవ్ చేసేందుకు బయటకు తీశాడు. స్క్యూ బ్రిడ్జి వద్ద యూ-టర్న్ తీసుకుని బెంజ్ సర్కిల్ కొత్త వంతెనపైకి రాగానే, కారు ముందు భాగం నుంచి దట్టమైన పొగలు రావడం మొదలైంది. ఇది గమనించిన ఇతర వాహనదారులు అతడిని హెచ్చరించారు

### అప్రమత్తమైన మెకానిక్ సురేశ్

దీంతో అప్రమత్తమైన మెకానిక్ సురేశ్ వెంటనే కారును పక్కకు ఆపి, కిందకు దిగిపోయాడు. అతను దిగిన క్షణాల్లోనే మంటలు వేగంగా కారు మొత్తం వ్యాపించాయి. పెద్ద శబ్దాలతో కారు టైర్లు పేలడంతో స్థానికంగా భయాందోళన నెలకొంది. చూస్తుండగానే కారు మంటల్లో పూర్తిగా కాలిబూడిదైంది.
సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనతో ఫ్లైఓవర్‌పై కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ప్రాథమిక విచారణ ప్రకారం, కారులో షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## నాగబాబుకు కేబినెట్ హోదా.. నెలకు రూ. 4.50 లక్షల జీతభత్యాలు!


-ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ నాగబాబుకు కేబినెట్ హోదా

-జీతభత్యాలు, ఇతర సౌకర్యాలను ఖరారు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు

-నెలకు రూ. 2 లక్షల జీతం..

-రూ. 2.50 లక్షల అలవెన్సులు

-మొత్తం రూ. 4.50 లక్షల మేర ప్రయోజనాలు అందే అవకాశం





**అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్సీ కొణిదెల నాగేంద్రరావు (నాగబాబు)కు రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ హోదా కల్పించింది. ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన జీతభత్యాలు, వ్యక్తిగత సిబ్బంది నియామకం, ఇతర ప్రయోజనాలను ఖరారు చేస్తూ పర్యావరణ, అటవీశాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల కాపీలను ఆర్థిక శాఖ సహా సంబంధిత శాఖలకు పంపింది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో, కేబినెట్ హోదా పొందిన వారికి వర్తించే ప్రయోజనాలకు సంబంధించి 2025 జనవరి 10న విడుదల చేసిన జీవో నంబర్ 7ను ప్రస్తావించారు. ఈ జీవో ప్రకారం కేబినెట్ హోదాలో ఉన్న వారికి నెలకు రూ. 2 లక్షల జీతం చెల్లిస్తారు. దీనికి అదనంగా, కార్యాలయ ఫర్నీచర్ ఏర్పాటు, వ్యక్తిగత సహాయ సిబ్బంది అలవెన్సులు, ఇతర సౌకర్యాల కల్పన కోసం వన్‌టైం గ్రాంట్‌గా మరో రూ. 2.50 లక్షలు అందిస్తారు. దీంతో జీతం, అలవెన్సులు అన్నీ కలిపి నెలకు మొత్తం రూ. 4.50 లక్షల వరకు ప్రయోజనాలు అందనున్నాయి. నాగబాబుకు కూడా ఇదే ప్యాకేజీ వర్తిస్తుందని స్పష్టమవుతోంది.

### ఇప్పటికే పలువురిని కేబినెట్ హోదాలో నియమకం

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటికే పలువురిని కేబినెట్ హోదాలో నియమించిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్‌గా నియమితులైన పెందుర్తి వెంకటేశ్, మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్‌లకు కేబినెట్ హోదా ఉంది. వీరితో పాటు ప్రభుత్వ సలహాదారులుగా ఉన్న ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు, ప్రకృతి వైద్య నిపుణుడు మంతెన సత్యనారాయణ రాజు, మాజీ కార్టూనిస్ట్ పోచంపల్లి శ్రీధర్ రావులకు కూడా ప్రభుత్వం కేబినెట్ హోదా కల్పించింది. ఇప్పుడు ఈ జాబితాలో నాగబాబు కూడా చేరారు.

## “ఎల్ నినో” పై చంద్రబాబు సమగ్ర వ్యూహం.. కలెక్టర్ల’కు ‘చంద్రబాబు’ కీలక ఆదేశాలు

-అమరావతిలో 8వ జిల్లా కలెక్టర్ల సదస్సు

-ఎల్ నినో ప్రభావంపై సమీక్ష

-36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను మూడేళ్లలో పూర్తి చేయాలని సీఎం ఆదేశం

-తాగునీరు, పశుగ్రాసానికి కొరత రాకుండా చూడాలని సూచన

-రైతులు, వినియోగదారులపై భారం పడకుండా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం





**అమరావతి,ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** ఎల్ నినోపై ప్రతి వారం సమీక్షలు నిర్వహిస్తానన్న ముఖ్యమంత్రి
రాష్ట్రంపై ‘సూపర్ ఎల్ నినో’ ప్రభావం పొంచి ఉన్న నేపథ్యంలో దానిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణను సిద్ధం చేసింది. అమరావతిలో జరిగిన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ అంశంపై లోతుగా చర్చించి, అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఎల్ నినో విపత్తును ఒక సవాల్‌గా స్వీకరించి, రైతులు, వినియోగదారులపై దాని ప్రభావం పడకుండా చూడటమే తమ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ఏ ఒక్కరూ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని, మంత్రులు, అధికారులు, కలెక్టర్లు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు.
నీటిపారుదల ప్రాజెక్టుల ప్రాముఖ్యతపై చంద్రబాబు ఈ సందర్భంగా నీటిపారుదల ప్రాజెక్టుల ప్రాముఖ్యతను చంద్రబాబు నొక్కి చెప్పారు. “ఈ సీజన్‌లో తీవ్రమైన ఎల్ నినో పరిస్థితుల్లోనూ పట్టిసీమ ద్వారా 39.5 టీఎంసీల గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తరలించి లక్షల ఎకరాల పంటను కాపాడగలిగాం. ప్రస్తుతం పట్టిసీమ నుంచి 8,100 క్యూసెక్కుల నీరు విడుదల అవుతుండగా, ప్రకాశం బ్యారేజీకి 6,700 క్యూసెక్కులు చేరుతోంది. ఇదే స్ఫూర్తితో రాష్ట్రాన్ని కరవు నుంచి శాశ్వతంగా గట్టెక్కించే 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను రాబోయే మూడేళ్లలో పూర్తి చేయాలి” అని లక్ష్యం నిర్దేశించారు.

### జలవనరుల శాఖ మంత్రిని, అధికారులను అభినందించిన సీఎం

వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ, హంద్రీనీవా పనులను వేగవంతం చేసిన జలవనరుల శాఖ మంత్రిని, అధికారులను అభినందించారు. నిర్దేశిత గడువు కంటే ముందే పనులు పూర్తి చేసే కాంట్రాక్టర్లకు, అధికారులకు ప్రోత్సాహకాలు అందిస్తామని ప్రకటించారు.

### ఎల్ నినో ప్రభావం వ్యవసాయం పైనే కాకుండా, ద్రవ్యోల్బణం రూపంలో కూడా...

ఎల్ నినో ప్రభావం కేవలం వ్యవసాయంపైనే కాకుండా, ద్రవ్యోల్బణం రూపంలో సాధారణ ప్రజలపైనా ఉంటుందని ముఖ్యమంత్రి హెచ్చరించారు. “పంటలు సరిగా పండకపోతే నిత్యావసరాల ధరలు పెరిగే ప్రమాదం ఉంది. దీనిని అరికట్టేందుకు మంత్రుల కమిటీ నిరంతరం పనిచేయాలి. రైతు బజార్లను చైతన్యవంతం చేయాలి. భవిష్యత్తులో డిమాండ్ ఉండే ఉల్లి, పప్పుధాన్యాలు, చిరుధాన్యాల వంటి పంటలు వేసేలా రైతులను ప్రోత్సహించాలి. అవసరమైతే రాయితీలపై విత్తనాలు అందించి, కనీస మద్దతు ధర ప్రకటించే అంశాన్ని కూడా పరిశీలించాలి” అని సూచించారు.

### రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలి

రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఏయే పంటలకు బీమా ఉందో గుర్తించి, ఆ పంటలు వేసేలా రైతులకు అవగాహన కల్పించాలని, పంట నష్టపోతే బీమా డబ్బులు అందేలా చూడాలని స్పష్టం చేశారు. తాగునీటి సమస్య తలెత్తకుండా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని చెరువులను నింపాలని, వచ్చే వేసవి వరకు నీటి సరఫరాకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. గతంలో తిరుమలకు నీటి ఎద్దడి వచ్చినప్పుడు 100 రోజుల్లో పైపులైన్ వేసి సంక్షోభాన్ని నివారించిన విషయాన్ని గుర్తుచేశారు.

### పశువుల దాణాకు కొరత రాకుండా, పచ్చదనం తగ్గకుండా

పశువుల దాణాకు కొరత రాకుండా, పచ్చదనం తగ్గకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాధార పంటలను ప్రోత్సహించడం, పశుగ్రాసం పండించడం, మల్చింగ్ కోసం విత్తనాలు వేయడం వంటి పనులు చేపట్టాలన్నారు. విత్తనాలను డ్రోన్ల ద్వారా చల్లే విధానాన్ని ప్రోత్సహించాలని, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల చాలా ఇరిగేషన్ ప్రాజెక్టులు ఆగిపోయాయి
“విపత్తులను మనం ఆపలేం. కానీ, ప్రజలపై వాటి ప్రభావం పడకుండా చూడటమే ప్రభుత్వాల బాధ్యత. 2019 తర్వాత వచ్చిన ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో చాలా ఇరిగేషన్ ప్రాజెక్టులు ఆగిపోయాయి. అవి పూర్తయి ఉంటే ఇప్పుడు ఇంత ఇబ్బంది ఉండేది కాదు” అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎల్ నినో పరిస్థితులపై ఇకపై ప్రతి వారం సమీక్ష జరుపుతానని, తాను కూడా క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్తానని ముఖ్యమంత్రి తెలిపారు

## రివ్యూలు కాదు.. రిజల్ట్స్ కావాలి.. అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

-రివ్యూలతో కాలయాపన వద్దు, - ఫలితాలు చూపాలని కలెక్టర్లకు సీఎం స్పష్టీకరణ

-ప్రో-యాక్టివ్‌గా పనిచేస్తూ, అభివృద్ధిలో జిల్లాలు, శాఖలు పోటీ పడాలని దిశానిర్దేశం

-‘సీఈఓ’ గుర్తింపు కన్నా ‘వాటర్ మ్యాన్’ అని పిలిపించుకోవడమే తనకు సంతృప్తి అన్న సీఎం

-నకిలీ ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి -వాస్తవ నివేదికలు ఇవ్వాలని అధికారులకు సూచన

-‘వన్ స్టేట్-వన్ విజన్-వన్ టీమ్-వన్ మిషన్’తో స్వర్ణాంధ్ర సాధన సాధ్యమన్న చంద్రబాబు



**అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** “గంటల తరబడి చేసే రివ్యూలు కాదు... నాకు క్షేత్రస్థాయిలో ఫలితాలు కావాలి. రియాక్టివ్ (ప్రతిస్పందించే) పాలన నుంచి ప్రో-యాక్టివ్ (చురుకైన) పాలన దిశగా అధికారులు మారాలి. ఆలోచనలు అద్భుతంగా ఉన్నా, వాటిని అమలు చేయకపోతే అవి నెరవేరని ఆశలుగానే మిగిలిపోతాయి” అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులకు స్పష్టమైన సందేశం ఇచ్చారు.

### అభివృద్ధి లక్ష్యాలపై అధికారులకు దిశానిర్దేశం

రాష్ట్ర సచివాలయంలో గురువారం ప్రారంభమైన 8వ జిల్లా కలెక్టర్ల సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. రెండు రోజుల పాటు మొత్తం 12 గంటల పాటు సాగే ఈ కీలక సదస్సులో తొలిరోజు, పాలనలో తీసుకురావాల్సిన మార్పులు, అభివృద్ధి లక్ష్యాలపై ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు

### ‘వన్ స్టేట్-వన్ విజన్-వన్ టీమ్’.. ఇదే మన మిషన్

ప్రజా సేవకులుగా అహంభావాలకు తావివ్వకుండా పనిచేయాలని సూచించిన ముఖ్యమంత్రి, నాయకత్వ లక్షణాలు ప్రదర్శించాలంటే ముందుగా యాజమాన్య బాధ్యత (ఓనర్‌షిప్) తీసుకోవడం అలవర్చుకోవాలని హితవు పలికారు. “ఫైల్ పెండింగ్‌లో ఉందంటే అభివృద్ధి పెండింగ్‌లో ఉన్నట్టే. ఫిర్యాదు పెండింగ్‌లో ఉందంటే ప్రజలకు న్యాయం ఆలస్యమవుతున్నట్టే. ప్రభుత్వాన్ని మభ్యపెట్టే నివేదికలు వద్దు, వాస్తవాలు నిర్భయంగా చెప్పండి. సమస్యను దాచిపెడితే అది పెద్దదవుతుంది, కానీ దానిపై బహిరంగంగా చర్చిస్తే పరిష్కారం లభిస్తుంది. సాధారణ పరిపాలన కాదు, ప్రజలు మెచ్చే సుపరిపాలన అందించాలి. ఇందుకోసం శాఖలు, జిల్లాలు, సెక్రటరీలు, కలెక్టర్లు ఒకరితో ఒకరు ఆరోగ్యకరంగా పోటీపడాలి. ‘వన్ స్టేట్-వన్ విజన్-వన్ టీమ్-వన్ మిషన్’... ఇదే మనందరినీ స్వర్ణాంధ్ర లక్ష్యం వైపు నడిపిస్తుంది” అని చంద్రబాబు ఉద్ఘాటించారు.

### సీఈఓ’ కన్నా ‘వాటర్ మ్యాన్’ గుర్తింపే ఆనందం

ఈ సందర్భంగా, సాగునీటి రంగంలో ప్రభుత్వం సాధించిన ప్రగతిపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, ఎకనమిక్ టైమ్స్ పత్రిక ముఖ్యమంత్రిని ‘సీఈఓ టు వాటర్‌మ్యాన్’ అంటూ ప్రచురించిన కథనాన్ని ప్రస్తావించారు. దీనికి స్పందించిన సీఎం చంద్రబాబు, ఆ గుర్తింపు తనకు ఎంతో ఆనందాన్నిచ్చిందని అన్నారు.

### వాటర్ మ్యాన్’ అని పేరు పెట్టినందుకు సంతోషంగా ఉంది

“గతంలో గ్లోబల్ డ్రీమ్ కేబినెట్‌లో నా పేరు వచ్చినప్పుడు గానీ, నన్ను సీఈఓ సీఎం అన్నప్పుడు గానీ నేను ఇంతలా సంతోషించలేదు. రాష్ట్రంలోని కరవు ప్రాంతాలకు, భౌగోళిక అసమానతల కారణంగా నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న ప్రాంతాలకు నీటిని అందించగలిగినప్పుడే నాకు నిజమైన సంతృప్తి. ఆ నీటి భద్రత, సంరక్షణ చర్యలను గుర్తించి ‘వాటర్ మ్యాన్’ అని పేరు పెట్టినందుకు సంతోషంగా ఉంది” అని ఆయన భావోద్వేగంగా అన్నారు. ఈ వ్యాఖ్యల అనంతరం సాగునీటి రంగంలో ముఖ్యమంత్రి కృషికి అభినందనగా సమావేశంలో ఉన్న కలెక్టర్లు, అధికారులు, మంత్రులు లేచి నిలబడి చప్పట్లతో (స్టాండింగ్ ఓవేషన్) గౌరవం తెలిపారు.
ఇది టీమ్ సక్సెస్..
గడిచిన 27 నెలల్లో రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టామని, రూ.1.40 లక్షల కోట్లు సంక్షేమానికి, రూ.1.50 లక్షల కోట్లు అభివృద్ధికి ఖర్చు చేశామని సీఎం వివరించారు. “హంద్రీనీవా, వెలిగొండ ఫేజ్-1, పోలవరం ఎడమ కాలువ ద్వారా నీళ్లిచ్చాం. పోలవరం ప్రాజెక్టును మార్చి 2027 నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ఈ విజయాలన్నీ ఏ ఒక్కరి వల్లో సాధ్యం కాలేదు. ప్రధాని మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారంతో పాటు మంత్రులు, అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు అందరూ ఒక జట్టుగా పనిచేయడం వల్లే ఇది సాధ్యమైంది. ఇది టీమ్ సక్సెస్” అని చంద్రబాబు పేర్కొన్నారు.

### నకిలీ ప్రచారాలను తిప్పికొట్టాలి

అవకాశాలను అందిపుచ్చుకుని, నకిలీ ప్రచారాలను తిప్పికొట్టాలి
ప్రతి జిల్లాలో 25 ప్రధాన ప్రాజెక్టులను, ప్రతి నియోజకవర్గంలో 10-15 ప్రాధాన్యతాంశాలను గుర్తించి వాటిని పూర్తి చేయాలని కలెక్టర్లకు ఆదేశించారు. జిల్లాలో ‘గ్రోత్ ఇంజన్లను’ గుర్తించి సంపద సృష్టించాలని సూచించారు. “టెక్నాలజీని అందిపుచ్చుకుని ‘డీప్ టెక్ గవర్నెన్స్’ ద్వారా నిర్ణయాల్లో వేగం, సేవల్లో నాణ్యత పెంచాలి. కొందరు పనిగట్టుకుని ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. వాటిని వెంటనే గుర్తించి, వాస్తవాలతో తిప్పికొట్టాలి. డీఎస్సీ-2025 విషయంలో ఇద్దరు మహిళా అధికారులు సమర్థంగా స్పందించి వాస్తవాలను ప్రజల ముందుంచారు. వారిని అభినందిస్తున్నాను” అని సీఎం అన్నారు.

### సంక్షోభ సమయాల్లోనే కలెక్టర్ల నాయకత్వ పటిమ బయటపడాలి

గత ప్రభుత్వ హయాంలోని ‘జే బ్రాండ్’ మద్యం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతిన్నదని, తాము కల్తీ బ్రాండ్లను రద్దు చేసి పారదర్శకత తీసుకొచ్చామని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో 54 శాతం లోటు వర్షపాతం నమోదైందని, నీటి భద్రత ఒక సవాలుగా మారిందని, అయినా తాగునీటి సరఫరాలో ఎలాంటి రాజీ పడబోమని హామీ ఇచ్చారు. సంక్షోభ సమయాల్లోనే కలెక్టర్ల నాయకత్వ పటిమ బయటపడాలని ఆయన పిలుపునిచ్చారు.

### భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే నా లక్ష్యం

2027 నాటికి భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే లక్ష్యమని, ప్రస్తుతం 13.44 శాతంగా ఉన్న రాష్ట్ర వృద్ధిరేటును 15 శాతానికి తీసుకెళ్దామని ఆయన అధికారులలో స్ఫూర్తి నింపారు. ఈ సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# టీపీసీసీ సాంస్కృతిక సేన సూర్యాపేట మహిళా విభాగం అధ్యక్షురాలిగా మౌనిక

**తిరుమలగిరి, సెప్టెంబర్ 10జర్నలిస్ట్ డైరీ :** టీపీసీసీ సాంస్కృతిక సేన సూర్యాపేట జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా గుగులోతు మౌనిక ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రంలోని సాంస్కృతిక సేన సూర్యాపేట జిల్లా కార్యాలయంలో గురువారం ఆమెను ఘనంగా సన్మానించారు. సాంస్కృతిక సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గుగులోతు మౌనికను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మౌనిక మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించిన సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు, జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తుంగతుర్తి



నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేలు, ఏఐసీసీ కమిటీ సభ్యులు రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నర్సన్న, రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకర జనార్దన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

**పల్లె పల్లెకు మాట.. పాటతో పార్టీ విజయమే లక్ష్యంగా**

పల్లె పల్లెకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పార్టీ సందేశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తానని మౌనిక తెలిపారు. అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సేన జిల్లా ప్రధాన కార్యదర్శి తడకమల్ల పరశురాములు, తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోతరాజు సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన వెంకటేష్, నియోజకవర్గ అధ్యక్షులు కొమ్ము ఆంజనేయులు, తిరుమలగిరి మండల అధ్యక్షులు వనగండ్ల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఫరీద్ నియామకం



**ఆమనగల్లు, సెప్టెంబర్ 10 జర్నలిస్ట్ డైరీ :** నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆమనగల్లు పట్టణానికి చెందిన ఫరీద్ నియమితులయ్యారు. ఆయనను నియమిస్తూ రాష్ట్ర కమిటీ నియామక పత్రాన్ని అందజేసింది. ఈ నియామకం సందర్భంగా ఆమనగల్లు పట్టణ కేంద్రంలో కేఎన్ఆర్ సేవాదళం ఆధ్వర్యంలో పూల బోకే అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మెకానిక్ బాబా మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఫరీద్ చేసిన పోరాటాలను పార్టీ గుర్తించి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం ఎంతో సంతోషదాయకమని అన్నారు. అనంతరం బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శీను నాయక్,పూసల పరమేష్, అనిల్, అంబులెన్స్ శీను, పాలాది పురుషోత్తం,సలీం, నాయకులు, సేవాదళశీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చీపురుపల్లి సమావేశంలో కన్నీళ్లు పెట్టుకున్న వైసిపి నేత బొత్స సత్యనారాయణ

**-మేనల్లుడు చిన్న శ్రీను టీడీపీలో చేరడంతో బొత్స భావోద్వేగం**
**-చీపురుపల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో కంటతడి పెట్టిన బొత్స**



**చీపురుపల్లి,జర్నలిస్ట్ డైరీ :** వ్యక్తులు వస్తుంటారు పోతుంటారు, పార్టీనే శాశ్వతమంటూ కేడర్‌కు ధైర్యం
వైసీపీ సీనియర్ నేత, ఏపీ శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తన మేనల్లుడు, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) టీడీపీలో చేరడంపై స్పందిస్తూ ఆయన కంటతడి పెట్టారు. చీపురుపల్లి నియోజకవర్గంలోని గరివిడి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఈ ఉద్విగ్నభరిత వాతావరణం చోటుచేసుకుంది.

**బొత్స ఒక్కసారిగా కన్నీళ్లు..**

చిన్న శ్రీనుతో తనకున్న అనుబంధాన్ని, కార్యకర్తలతో అతనికి ఉన్న సంబంధాలను గుర్తు చేసుకుంటూ బొత్స ఒక్కసారిగా కన్నీళ్లు పెట్టుకున్నారు. దీంతో సమావేశంలో ఒక్కసారిగా నిశ్శబ్దం అలుముకుంది. అనంతరం తేరుకున్న ఆయన, కార్యకర్తలకు ధైర్యం నూరిపోశారు. "రాజకీయాల్లో వ్యక్తులు వస్తుంటారు, పోతుంటారు. కానీ పార్టీ శాశ్వతం. వ్యక్తిగత ప్రయోజనాల కోసమే కొందరు పార్టీలు మారుతుంటారు. ఎవరూ అధైర్యపడొద్దు" అని ఆయన పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి ఆశయాల సాధన కోసం అందరం కలిసికట్టుగా పనిచేద్దామని, తాను, ఇతర సీనియర్ నేతలు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.

**జిల్లా, నియోజకవర్గ బాధ్యతలను పూర్తిగా చిన్న శ్రీనుకే అప్పగించా...**

రాష్ట్ర స్థాయి బాధ్యతల్లో తాను బిజీగా ఉండటంతో జిల్లా, నియోజకవర్గ బాధ్యతలను పూర్తిగా చిన్న శ్రీనుకే అప్పగించానని బొత్స గుర్తుచేశారు. అయితే, కనీసం కార్యకర్తలకు కూడా సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా పార్టీ మారడం అందరినీ షాక్‌కు గురి చేసిందని పలువురు నేతలు అన్నారు

## చాకలి ఐలమ్మ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**పద్మావతి కాలనీలో ఘనంగా ఐలమ్మ వర్ధంతి**





**మిడ్జిల్,మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 10 జర్నలిస్ట్ డైరీ** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ధీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఐలమ్మ విగ్రహానికి మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, నగర మేయర్ జి.మమత, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనితా మధుసూదన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రజక సంఘం నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూత్పూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



మంటల్లో చిక్కుకొని చనిపోయిన వ్యక్తి



**మంటల్లో చిక్కుకుని వ్యక్తి మృతి..**
**భారీగా మేకలు మృతి**
**సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ డి.జానకి**

**మిడ్జిల్,సెప్టెంబర్ 10 జర్నలిస్ట్ డైరీ :** భూత్పూర్ సమీపంలోని కేబీఎన్ ఫంక్షన్ హాల్ వద్ద జాతీయ రహదారి-44పై గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మేకల లోడ్‌తో వెళ్తున్న యూపి 77 బి.ఎన్. 7458 నంబర్ వాహనం అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న సూచిక బోర్డును ఢీకొనడంతో బోర్డు రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. అదే సమయంలో వాహనం ఇంధన ట్యాంకు దెబ్బతినడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వాహన క్యాబిన్‌లో ఉన్న డ్రైవర్‌తో పాటు మరో ముగ్గురిలో డ్రైవర్ తీవ్రంగా గాయపడటంతో భూత్పూర్ పోలీసులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. అయితే మేకలతో ఉన్న భాగంలో ఉన్న ఓ వ్యక్తిపై మేకలు ఒక్కసారిగా పడిపోవడంతో బయటకు రాలేక మంటల్లో చిక్కుకుని మృతి చెందినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ ఘటనలో పెద్ద సంఖ్యలో మేకలు సైతం మృతి చెందాయి. సమాచారం అందుకున్న భూత్పూర్ పోలీసులు, స్థానిక పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. రహదారిపై పడిన సూచిక బోర్డును తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి రాకపోకలను పునరుద్ధరించారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న జిల్లా ఎస్పీ డి.జానకి ఘటనాస్థలిని పరిశీలించి సహాయక చర్యలను సమీక్షించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని, ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఘటనాస్థలిలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐలు రామకృష్ణ, ఇజాజ్‌ఉద్దీన్, ఎస్ఐలు నాగన్న, వేణుతో పాటు అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఉన్నారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా





**మిడ్జిల్,సెప్టెంబర్ 10,జర్నలిస్ట్ డైరీ :** మహబూబ్‌నగర్ కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం, వీవీప్యాట్ గోదామును జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా గురువారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు త్రైమాసిక తనిఖీలో భాగంగా ఈవీఎంలు, వీవీప్యాట్‌ల భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. గోదాములో సిబ్బంది హాజరు లాగ్‌బుక్, సీసీటీవీ రికార్డింగ్, ఈవీఎం, వీవీప్యాట్ గదులను కలెక్టర్ పరిశీలించారు. గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తనిఖీ వివరాలతో సమగ్ర నివేదికను ఎన్నికల సంఘానికి పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఏ.నిర్మలతో పాటు బీజేపీ ప్రతినిధి పి.రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రతినిధి ఎం.సాయిబాబా, సీపీఐ(ఎం) ప్రతినిధి ఎన్.కురుమూర్తి, టీడీపీ ప్రతినిధి ఎం.మురళి, వైఎస్సార్‌సీపీ ప్రతినిధి బి.డి.సామ్యూల్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక



హాట్ ఫోజులతో రెచ్చిపోతున్న కృతిశెట్టి..

# సర్దార్ 2'కు బిగ్ షాక్..

## - ఖాళీగా థియేటర్లు, ఏకంగా షోలు కూడా రద్దు !




తమిళ స్టార్ హీరో కార్తీ, దర్శకుడు పి.ఎస్. మిత్రన్ కాంబినేషన్‌పై ఉన్న అంచనాలు 'సర్దార్ 2' విషయంలో వర్కౌట్ కాలేదనే టాక్ వినిపిస్తోంది. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'సర్దార్' మంచి విజయాన్ని అందుకోవడంతో.. దానికి సీక్వెల్‌గా తెరకెక్కిన ఈ చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా కార్తీకి తెలుగులోనూ మంచి మార్కెట్ ఉండటంతో రెండు రాష్ట్రాల్లోనూ సినిమాకు మంచి స్పందన వస్తుందని భావించారు.అయితే థియేటర్లలోకి వచ్చిన తర్వాత పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా కనిపిస్తోందని ట్రేడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మొదటి రోజు నుంచే ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడంలో 'సర్దార్ 2' విఫలమైందనే వార్తలు వస్తున్నాయి.తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రధాన నగరాలు, పట్టణాల్లో 'సర్దార్ 2' ఆక్యుపెన్సీ చాలా తక్కువగా నమోదవుతోందిముఖ్యంగా ఉదయం, మధ్యాహ్నం ఆటలకు ప్రేక్షకుల సంఖ్య మరింత తక్కువగా ఉండటంతో కొన్ని మల్టీప్లెక్స్ స్క్రీన్లలో పరిస్థితి ఆందోళనకరంగా మారినట్లు తెలుస్తోంది. కొన్ని చోట్ల టికెట్ బుకింగ్స్ కనీస స్థాయికి కూడా చేరకపోవడంతో షోలు రద్దు చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. సాధారణంగా స్టార్ హీరో సినిమా విడుదలైన తొలి రోజుల్లో మల్టీప్లెక్స్‌లలో ముందస్తు బుకింగ్స్‌తోనే మంచి సందడి కనిపిస్తుంది. కానీ 'సర్దార్ 2' విషయంలో మాత్రం అలాంటి పరిస్థితి కనిపించకపోవడం కార్తీ అభిమానులను నిరాశకు గురిచేస్తోంది. సర్దార్ 2' విడుదలకు ముందు నుంచే అడ్వాన్స్ బుకింగ్స్ ఆశించిన స్థాయిలో లేవనే వార్తలు వచ్చాయి. సీక్వెల్ కావడంతో మొదటి భాగం విజయాన్ని బేస్ చేసుకుని భారీ ఓపెనింగ్స్ వస్తాయని భావించినా.. బుకింగ్స్‌లో మాత్రం పెద్దగా ఊపు కనిపించలేదని సమాచారం.

కార్తీకి తెలుగులో ఉన్న క్రేజ్ కూడా ఈ సినిమాకు పూర్తిస్థాయి ఓపెనింగ్స్ తీసుకురాలేకపోయిందనే చర్చ జరుగుతోంది. విడుదల తర్వాత వచ్చిన మిశ్రమ స్పందన దీనిపై మరింత ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. 'సర్దార్ 2'పై వస్తున్న ప్రధాన విమర్శల్లో సినిమా నిడివి కూడా ఒకటిగా మారింది. దాదాపు మూడు గంటల నిడివి ఉండటం, ముఖ్యంగా ద్వితీయార్థంలో కథనం నెమ్మదించడం ప్రేక్షకులకు కనెక్ట్ కాలేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.మొదటి భాగంలో ఉన్న వేగం, ఆసక్తికరమైన మలుపులను సీక్వెల్‌లో కొనసాగించడంలో దర్శకుడు పి.ఎస్. మిత్రన్ తడబడ్డారనే టాక్ కూడా సోషల్ మీడియాలో కనిపిస్తోంది. భారీ యాక్షన్ సన్నివేశాలు ఉన్నప్పటికీ.. అవి కథతో పూర్తిస్థాయిలో ముడిపడలేదని కొందరు ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. సినిమాలో కార్తీతో పాటు ఎస్.జె. సూర్య, మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్ వంటి క్రేజీ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించారు. దీంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.కాని కథ, కథనం, ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే విధానం వంటి అంశాలే చివరకు బాక్సాఫీస్ ఫలితాన్ని నిర్ణయిస్తాయని సినీ వర్గాలు అంటున్నాయి.

# టాలీవుడ్‌లో శ్రీలీల చాప్టర్ క్లోజ్..


## బాలీవుడ్‌పైనే ఫోకస్!

సినీ రంగంలో హీరోయిన్ల కెరీర్ ఎప్పుడు ఎలా మారుతుందో చెప్పడం కష్టం. ఒక్క హిట్‌తో స్టార్‌డమ్ అందుకున్న వారు.. వరుస పరాజయాలతో అవకాశాలు కోల్పోయే పరిస్థితి కూడా ఉంటుంది. ప్రస్తుతం శ్రీలీల కెరీర్ కూడా ఇలాంటి కీలక దశలో ఉన్నట్లు టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కొంతకాలం పాటు తెలుగు చిత్ర పరిశ్రమలో వరుస అవకాశాలతో దూసుకెళ్లిన శ్రీలీల.. తన డ్యాన్స్, గ్లామర్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అగ్ర హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు కూడా అందుకుంది. అయితే ఆమె నటించిన కొన్ని చిత్రాలు ఆశించిన స్థాయిలో విజయాలు సాధించకపోవడంతో ప్రస్తుతం టాలీవుడ్‌లో అవకాశాలు కొంత తగ్గినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో శ్రీలీల తన కెరీర్‌కు కొత్త దిశను ఎంచుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే వైద్య విద్యను పూర్తి చేసిన ఆమె.. ఇక పూర్తిస్థాయిలో సినిమాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ముఖ్యంగా బాలీవుడ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవడంతో పాటు అక్కడే కెరీర్‌ను బలంగా నిర్మించుకోవాలని భావిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్‌పై ఫోకస్ పెంచిన శ్రీలీల.. అందుకు అనుగుణంగా హైదరాబాద్ నుంచి ముంబైకి మకాం మార్చినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం కార్తీక్ ఆర్యన్ సరసన నటిస్తూ హిందీ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమా తనకు బాలీవుడ్‌లో మంచి గుర్తింపు తీసుకొస్తుందని శ్రీలీల ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఇకపై సౌత్ సినిమాలతో పాటు బాలీవుడ్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.



# గోవిందుడిగా రవిమోహన్..

## మంచు మనోజ్ 'వడ్డీ కాసులవాడ' నుంచి ఫస్ట్ లుక్ విడుదల!





టాలీవుడ్ రాకింగ్ స్టార్ మంచు మనోజ్ హీరోగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'వడ్డీ కాసులవాడ'. తేజ్ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను ఎకే ఎంటర్‌టైన్‌మెంట్స్, ఏటీవీ ఒరిజినల్స్ బ్యానర్లపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ ఒక ఆసక్తికరమైన అప్‌డేట్‌ను విడుదల చేశారు. ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్న జయరవి బర్త్‌డే నేడు. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను పంచుకున్నారు.ప్రతి ఒక్కరి హృదయాల్లో కొలువై ఉండే శ్రీ గోవిందుడి (శ్రీనివాసుడి) దివ్య పాత్రలో నటిస్తున్న రవిమోహన్‌కు చిత్ర యూనిట్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ఫస్ట్ లుక్‌ను లాంచ్ చేసింది. ఈ ప్రత్యేకమైన ప్రాజెక్ట్‌లోకి ఆయనను స్వాగతించడం చాలా సంతోషంగా ఉందని మేకర్స్ పేర్కొంటూ 'ఓం నమో వేంకటేశాయ' అంటూ బర్త్‌డే విషెస్ తెలిపారు. ఈ చిత్రానికి ప్రసాద్ మూరెళ్ల సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ఆర్ట్ కొల్లా ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. అలాగే కో-ప్రొడ్యూసర్లుగా దయా పన్నెం, అజయ్ సుంకర, కిషోర్ గరికపాటి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వైవిధ్యమైన కథాంశంతో రూపుదిద్దుకుంటున్న ఈ పాన్-ఇండియా చిత్రంపై ప్రస్తుతం ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# ఎట్టకేలకు సెన్సార్ పూర్తి చేసుకున్న ప్రశాంత్ నీల్ '418'..

-సెప్టెంబర్ 18న గ్రాండ్ రిలీజ్

అగ్ర దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పిస్తున్న తొలి హర్రర్ థ్రిల్లర్ సినిమా '418'. కన్నడ దర్శకుడు కీర్తన్ నడగౌడ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మించారు. చాలా రోజుల నుంచి సెన్సార్ సమస్యలు ఎదుర్కోంటున్న ఈ చిత్రం ఎట్టకేలకు సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుందిసెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి 'ఏ' సర్టిఫికేట్ జారీ చేసింది. భయానక హర్రర్ అంశాలతో తెరకెక్కిన ఈ సినిమాతో ప్రేక్షకులకు అసలైన భయం ఏంటో చూపించబోతున్నామని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు హర్రర్ సినిమాలను చూసి నవ్వుకున్నది చాలు.. ఇక భయపడే సమయం వచ్చింది అంటూ చిత్ర యూనిట్ పేర్కొంది. సూర్య రాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడాల ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాకు దినేష్ దివాకర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. సంచలన విషయాలతో కూడిన ఈ భయానక చిత్రం సెప్టెంబర్ 18న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.




Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465